నిజం News
Voice of Truth

# నిజం చెపుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక

సూర్యాపేట | గురువారం | 08-05-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:64 | పేజీలు: 4 | వెల: రూ.1/-







# ఆపరేషన్ సిందూర్

**ఆపరేషన్ సిందూర్ విజయవంతం** కేబినెట్‌కు వివరించిన ప్రధాని మోదీ

## పహల్గామ్ దాడికి ప్రతీకారంగా, ఉగ్ర నిర్మూలన లక్ష్యంగా చర్య

- ఆపరేషన్ సిందూర్' పై కేబినెట్‌కు వివరించిన ప్రధాని మోదీ
- సరిహద్దు ఆవల 9 ఉగ్రవాద శిబిరాలపై భారత దళాల దాడులు
- ప్రణాళిక ప్రకారమే ఆపరేషన్, తప్పులు లేవన్న ప్రధాని

న్యూఢీల్లీ,మే7,(నిజంచెపుతాం) భారత రక్షణ దళాలు చేపట్టిన "ఆపరేషన్ సిందూర్" వివరాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం కేంద్ర కేబినెట్‌కు తెలియజేశారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా బుధవారం తెల్లవారుజామున సరిహద్దు అవతల ఉన్న తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై భారత దళాలు లక్షిత దాడులు నిర్వహించాయి. ఈ దాడులు ముందుగా నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారమే, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా విజయవంతంగా పూర్తయ్యాయని ప్రధాని కేబినెట్‌కు తెలిపారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో 26 మంది పౌరుల మృతికి కారణమైన ఉగ్రదాడికి ప్రతిస్పందనగా ఈ సైనిక చర్య చేపట్టినట్లు ప్రధాని వివరించారు. భారత త్రివిధ దళాలు (ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్) అత్యంత సమన్వయంతో ఈ ఆపరేషన్‌ను నిర్వహించాయని, సాయుధ బలగాల వృత్తి నైపుణ్యం, దేశ భద్రత పట్ల వారి నిబద్ధత ప్రశంసనీయమని మోదీ కొనియాడినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఉగ్రవాదంపై పోరులో ప్రధాని నాయకత్వానికి, సైన్యానికి కేబినెట్ మంత్రులు ఏకగ్రీవంగా మద్దతు పలికారు."ఆపరేషన్ సిందూర్" అనే సంకేత నామంతో జరిగిన ఈ దాడులను ప్రధాని మోదీ స్వయంగా పర్యవేక్షించారు. పహల్గామ్ దాడిలో భర్తలను కోల్పోయిన మహిళలకు నివాళిగా ఈ ఆపరేషన్‌కు ఆ పేరు పెట్టినట్లు తెలిసింది. "ఆపరేషన్ సిందూర్" అనే సంకేత నామంతో జరిగిన ఈ దాడులను ప్రధాని మోదీ స్వయంగా పర్యవేక్షించారు. పహల్గామ్ దాడిలో భర్తలను కోల్పోయిన మహిళలకు నివాళిగా ఈ ఆపరేషన్‌కు ఆ పేరు పెట్టినట్లు తెలిసింది. బుధవారం విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రీతో కలిసి భారత సాయుధ దళాలకు చెందిన ఇద్దరు మహిళా అధికారులు, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మీడియా



సమావేశంలో పాల్గొన్నారు. బుధవారం తెల్లవారుజామున 1:05 నుంచి 1:30 గంటల మధ్య విశ్వసనీయ నిఘా సమాచారం ఆధారంగా ఈ దాడులు జరిపినట్లు వారు వెల్లడించారు. సరిహద్దు ఆవలి ఉగ్రవాద మౌలిక సదుపాయాలు, ఉగ్రవాదులను ప్రవేశపెట్టే లాంచ్‌ప్యాడ్‌లు, శిక్షణా కేంద్రాలను ధ్వంసం చేయడమే ఈ ఆపరేషన్ ప్రధాన లక్ష్యమని వారు స్పష్టం చేశారు.

## భారతీయుడిగా గర్వంగా ఉంది

- పాక్‌లోని ఉగ్రవాద శిబిరాలపై భారత సైన్యం దాడి
- ఇది దేశ పౌరులందరూ ఏకతాటిపై నిలవాల్సిన సమయం
- రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విభాగాలూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు
- సాయంత్రం జరగనున్న మాక్ డ్రిల్‌ను స్వయంగా పర్యవేక్షించనున్న ముఖ్యమంత్రి
- ఢిల్లీలో ఉన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెంటనే హైదరాబాద్‌కు రావాలని సూచన
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

11



హైదరాబాద్,మే7,(నిజం చెపుతాం) పాకిస్థాన్ భూభాగంలోని ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుని భారత సైనిక దళాలు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఒక భారతీయుడిగా తాను ఎంతో గర్వపడుతున్నానని అన్నారు. ఈ కీలక సమయంలో దేశ ప్రజలందరూ ఏకతాటిపై నిలిచి, జాతీయ ఐక్యతను ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు ముఖ్యమంత్రి తన అధికారిక 'ఎక్స్' ఖాతాలో 'జైహింద్' అంటూ తన స్పందనను తెలియజేశారు.'ఆపరేషన్ సిందూర్' పరిణామాల నేపథ్యంలో రాష్ట్రంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందుజాగ్రత్త చర్యలు చేపట్టాలని అన్ని ప్రభుత్వ విభాగాలను రేవంత్ రెడ్డి అప్రమత్తం చేశారు. ఈ మేరకు ఉన్నతాధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఈ రోజు సాయంత్రం రాష్ట్రంలో నిర్వహించ తలపెట్టిన మాక్‌డ్రిల్ కార్యక్రమాన్ని కూడా ఆయన స్వయంగా పర్యవేక్షించనున్నారు. రాష్ట్ర భద్రతా యంత్రాంగం సంసిద్ధతను సమీక్షించడమే ఈ పర్యవేక్షణ ఉద్దేశంగా తెలుస్తోంది.



## ఆపరేషన్ సిందూర్ విజయవంతం

- పాక్, పీఓకేలోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం 'ఆపరేషన్ సిందూర్'
- తొమ్మిది కీలక ఉగ్ర లక్ష్యాలు ధ్వంసం
- సైనిక చర్యను ప్రశంసించిన కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే
- పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిచర్యగా ఈ ఆపరేషన్

11

న్యూఢీల్లీ,మే7,(నిజంచెపుతాం) పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై భారత సాయుధ బలగాలు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతమైంది. అత్యంత కచ్చితత్వంతో కూడిన ఈ సైనిక దాడిని కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే ప్రశంసించారు. సాయుధ బలగాల ధైర్యసాహసాలను, కచ్చితమైన కార్యాచరణను వారు కొనియాడారు.

## పాతబస్తీలో హైడ్రా కూల్చివేతలు...

- బండ్లగూడలో అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన హైడ్రా
- నిరసన చేపట్టిన ఎంఐఎం కార్పొరేటర్లు, మహిళా నాయకులు అరెస్ట్
- అక్రమ నిర్మాణాలపై సమాచారం అందిస్తే చర్యలు తీసుకుంటాం

హైదరాబాద్,మే7,(నిజం చెపుతాం) హైదరాబాద్ పాతబస్తీ ప్రాంతంలోని ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలకు వ్యతిరేకంగా హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (హైడ్రా) అధికారులు కఠిన చర్యలు చేపట్టారు.



11



## భారత సైన్యంపై కేసీఆర్ ప్రశంసలు

- ఉగ్రవాదం అంతం కావాలని పిలుపు
- దేశ రక్షణలో సైన్యం అప్రమత్తంగా ఉండాలని సూచన

హైదరాబాద్,మే7,(నిజం చెపుతాం) ఆపరేషన్ సిందూర్ చేపట్టిన భారత సైన్యంపై మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రశంసలు కురిపించారు. ఒక భారతీయుడిగా తాను గర్వపడుతున్నానని ఆయన పేర్కొన్నారు. ఉగ్రవాదం సమూలంగా అంతం కావాల్సిందేనని ఆయన అభిప్రాయపడ్డారు."భారత సైన్యం ప్రదర్శించిన సైనిక పాటవానికి ఒక భారతీయుడిగా నేను గర్వపడుతున్నాను" అని సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఉగ్రవాదం, ఉన్మాదం ఏ రూపంలో ఉన్నా, ఏ దేశంలో ఉన్నా అది ప్రపంచ మానవాళికి తీవ్ర నష్టం కలిగిస్తుందని, దాని వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని ఆయన స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని కచ్చితంగా అంతమొందించాలని ఉద్ఘాటించారు.ప్రపంచ శాంతి, సామరస్యాలు నెలకొనాలంటే ఉగ్రవాద నిర్మూలనకు సానుకూల దృక్పథంతో ఆలోచించే ప్రపంచ శక్తులన్నీ ఏకతాటిపైకి రావాలని కేసీఆర్ పిలుపునిచ్చారు.

భారత్ లక్ష్యం పాకిస్థాన్ కాదు..

## ఉగ్రవాదులు మాత్రమే

- ఆపరేషన్ సిందూర్'తో పాకిస్థాన్‌కు గట్టి సమాధానం ఇచ్చామన్న రాజ్‌నాథ్ సింగ్
- రాత్రికి రాత్రే మన సైనికులు ఉగ్రవాద శిబిరాలపై సాహసోపేత దాడులు



11

న్యూఢీల్లీ,మే7,(నిజంచెపుతాం) భారత సైనికులు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' ద్వారా పాకిస్థాన్‌కు గట్టి గుణపాఠం చెప్పామని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. మన సైనికులు రాత్రికి రాత్రే అద్భుత పరాక్రమం ప్రదర్శించి, ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసి చరిత్ర సృష్టించారని కొనియాడారు.సరిహద్దు రహదారుల సంస్థ (బీఆర్ఓ) చేపట్టిన పలు ప్రాజెక్టులను ఆరు రాష్ట్రాలు

## ఆపరేషన్ సిందూర్ అనివార్యమైన చర్య

- దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడం ముఖ్యమైన కర్తవ్యమన్న జగన్
- ఉగ్ర చర్యలను మన రక్షణ దళాలు తిప్పికొట్టాయని వ్యాఖ్య
- వైఎస్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి



కేంద్ర జల సంఘం ఛైర్మన్‌తో

## ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ

- మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ, ఎన్‌డీఎస్‌ఏ నివేదికపై చర్చ
- కృష్ణాపై టెలిమెట్రీల ఏర్పాటుకు నిధులు కేటాయించినట్లు వెల్లడి
- పాలమూరుకు 45, సమ్మక్క-సారక్కకు 44 టీఎంసీల కేటాయింపునకు విజ్ఞప్తి
- పోలవరం బ్యాక్ వాటర్ నష్ట నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్



11

హైదరాబాద్,మే7,(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) ఛైర్మన్‌తో సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు ముఖ్యమైన జల వివాదాలు, ప్రాజెక్టుల పురోగతి, నీటి కేటాయింపులపై విస్తృతంగా చర్చించారు.

తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు కర్రెగుట్టల్లో

## ఎదురుకాల్పులు

- ఘటనా స్థలంలో కొనసాగుతున్న కాల్పులు, మృతుల సంఖ్య పెరిగే అవకాశం





చర్ల,మే7,(నిజంచెపుతాం) తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన కర్రెగుట్టల్లో ఈ ఉదయం భద్రతా బలగాలు మరియు మావోయిస్టుల మధ్య భీకరమైన ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో ఇప్పటివరకు 22 మంది మావోయిస్టులు మరణించినట్లు అధికార వర్గాలు ప్రాథమికంగా వెల్లడించాయి. ప్రస్తుతం ఘటనా స్థలంలో కాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని సమాచారం.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల సమీపంలోని అటవీ ప్రాంతమైన కర్రెగుట్టలను లక్ష్యంగా చేసుకుని భద్రతా బలగాలు ఈ భారీ ఆపరేషన్‌ను చేపట్టాయి. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్జీ), కోబ్రా, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్), స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్టీఎఫ్), బస్తర్ ఫైటర్స్, ఛత్తీస్‌గఢ్ ఆర్మ్‌డ్ ఫోర్స్ (సీఏఎఫ్) కు చెందిన బలగాలు సంయుక్తంగా ఈ కూంబింగ్ ఆపరేషన్‌లో పాల్గొంటున్నాయి.ఈ కీలక ఆపరేషన్‌ను అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఏడీజీ) వివేకానంద సిన్హా స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు తెలిసింది.గాలింపు చర్యలను ముమ్మరం చేశాయి.

## కర్రెగుట్టల్లో భారీ ఎన్ కౌంటర్...

## 22 మంది మావోలు మృతి

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన తహసీల్దార్

**- రైతులుకొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సహకరించాలి- తహసీల్దార్ అంబటి ఆంజనేయులు**



డిండి మే 07,నిజంచెపుతాం :డిండి మండల ఖానాపూర్ గ్రామము నందలి ఎఫ్ .ఎ.సి.యస్ పి. పి. సి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నేడు తనిఖీ చేసి తగు సూచనలు చేసిన తహసీల్దార్ ఆంజనేయులు తెలంగాణ రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం రైతన్నల వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను పెంపొందించడం కోసం,రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సంక్షేమ పథకాలు అందించడం చాలా సంతోషకరమైన విషయమని ఇందులో భాగంగా రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయడంలో కూడా రైతులు ఇబ్బంబంది పడకుండా వారికి సలహా సూచనలు ఇస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగాకుండా చూడాలని పి.పి. సి సిబ్బందికి సూచించారు. ఈ కేంద్రానికి 10,000 గన్ని బ్యాగులు అవసరము మేరకు బ్యాగులను కల్పించడము జరిగినదని తెలిపారు రైతులుతమ దాన్యమును తాలు, రాళ్ళురంగు మారిన దాన్యము లేకుండా శుబ్రపరచుకోవాలని తెలిపారు.

# పహల్గాంలో జరిగిన ఉగ్రవాద చర్యకు భారత్ ప్రతీకార చర్య

**-ఇది నయా భారత్ ఆపరేషన్ సిందూరతో పాక్ లో భారత సైన్యం మెరుపు దాడులు**
**-భారత్ తో పెట్టుకుంటే..పాకిస్థాన్ నేల మట్టమవుతుంది**
**- ఐ ఎన్ టి యు సి చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాంద్ పాషా**



సంస్థాన్ నారాయణపురం,మే07,(నిజం చెపుతాం):ఇటీవల జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో పర్యాటకులపై విచక్షణ రహితంగా కాల్పులు జరిపిన పాకిస్తాన్ లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ సైన్యం బుధవారం తెల్లవారు జామున మెరుపు దాడులు జరిపి..పాక్ ఆక్రమిత కాశ్మీర్ లో,పాకిస్థాన్ లో మొత్తం 9 చోట్ల భారత వైమానిక దళం ఉగ్రవాదుల స్థావరాలను నెల మట్టం చేసి భారత ఆర్మీ సత్తా ఏమిటో పాకిస్తాన్ కు రుచి చూపించారని ఐ ఎన్ టి యు సి చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాంద్ పాషా అన్నారు.బుధవారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు.ఇది నయా భారత్ అని,భారత్ తో పెట్టుకుంటే ప్రతీకార చర్యలు తప్పవని భారత సైన్యం నిరూపించిందన్నారు.పాకిస్థాన్ ఉగ్రవాదులను ప్రోత్సహిస్తూ వారికి ఆశ్రయం ఇస్తూ సహకరిస్తుంటే చూస్తూ ఊరుకోదని నిరూపించిందన్నారు.సిందూర పేరుతో భారత సైన్యం ఉగ్రవాద స్థావరాలపై రాత్రి మెరుపు దాడులు చేయడం పట్ల యావత్తూ భారత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.

# మైనర్లు నడిపిన వాహనదారులపై కేసు నమోదు చేయాలి...



ఆలేరు మే 7 (నిజం చెపుతాం) మైనర్లు వాహనాలు నడపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అంతర్జాతీయ మానవ హక్కుల కమీషన్ జిల్లా ప్రదాన కార్యదర్శి పటేల్ వంశీ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ద్వి చక్ర వాహనాలపై ముగ్గురు వెళ్లినపట్టికి పోలీసులు నిర్లక్ష్యం వహిస్తున్నారనీ,ఎలాంటి సిసి కెమెరాలు పని చేయకపోవడంతో ట్రాఫిక్ నిబంధనలు అమలు కావడం లేదన్నారు.ఎలాంటి పర్యవేక్షణ జాతీయ రహదారి పై లేనందున వాహనదారులు ఇష్టారాజ్యంగా వెళ్లడం జరుగుతుంది.ఎదుటి వారి ప్రాణాలతో వాహనదారులు చెలగాటం ఆడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వాహనాలు నడిపే క్రమంలో ప్రతి ఒక్కరూ నిదానంగా వెళ్లకుండా నిర్లక్ష్యం గా దూసుకెళ్లడాన్ని ఖండించారు.పోలీసులు,ట్రాఫిక్ వారంతా నిరంతరం రహదారులపై పర్యవేక్షణ చేసి నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు,జైలు శిక్ష అమలు చేయాలని డిమాండ్ చేశారు.మైనర్లకు వాహనాలు ఇస్తూ ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు జైలు శిక్ష,జరిమానా విధించాలనీసంబధిత అధికారులను కోరారు.

# ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరుకుంటూ ప్రచారం నిర్వహించిన అధ్యాపకులు




ఆలేరు మే 7 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా అలేరు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలంటూ అధ్యాపక బృందం ప్రచారం నిర్వహిస్తున్నారు.తెలంగాణా రాష్ట్రం లోనే అత్యున్నత క్వాలిఫికేషన్స్ తో పీజి,సెట్,ఎస్.ఎల్.ఈ.టి,నెట్,ఎం.ఈ.డి,పీ.హెచ్.డి మరియు బోధనలో అపార అనుభవమున్న అధ్యాపకులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆలేరు లో ఉన్నారని,విద్యార్థుల తల్లిదండ్రులు డిగ్రీ కళాశాలను సందర్శించి ఇక్కడ ఉన్న అన్ని వసతులను పరిశీలించి ఇంటర్మీడియట్ పూర్తి చేసిన మీ పిల్లలను ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆలేరు దోస్తు కోడ్ 4010 కు మొదటి ప్రాధాన్యత ఇచ్చి చేర్పించాలని సూచించారు.కళాశాలలో బి.ఎస్సీ,బి. కామ్ మరియు బి.ఏ గ్రూపుల్లో వివిధ ఆప్షనల్స్ అందుబాటులో వున్నాయన్నారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆలేరు అత్యంత ప్రతిష్టాత్మకమైన జాతీయ స్థాయిలో న్యాక్ బిం గ్రేడ్ ను సాధించి ఐ.ఎస్.ఓ గుర్తింపు,ఎన్.ఐ.ఆర్.ఎఫ్ రిజిస్ట్రేషన్,10 ఎకరాల స్థలంలో నిర్మించిన విశాలమైన అత్యున్నత ప్రమాణాలతో కూడిన తరగతి గదులు,ప్రయోగశాలలు,గ్రంధాలయం,ప్లేస్ మెంట్ సెల్,జాతీయ సేవా పథకం మరియు సువిశాలమైన ఆటస్థలంతో క్రీడా విభాగం కలిగి ఉందని,మన ప్రభుత్వ డిగ్రీ కళాశాల అలేర్ లో ఈ విద్యా సంవత్సరం లో చేరి మెరుగైన భవిష్యత్తును పొందాలని,విద్యా వ్యాపారవేత్తల వ్యాపార ప్రలోభాలకు కావొద్దని సూచించారు."మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు హామీ మాది అడ్మిషన్ తీసుకునే బాధ్యత మీది."అనే స్లోగన్ తో ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు.దోస్త్ ద్వార అడ్మిషన్ మరియు ఇతర వివరాలకు కళాశాలలో సంప్రదించాలని తెలియజేశారు.

# అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం



వలిగొండ మే 7 (నిజం చెపుతాంమండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో గల శ్రీ భూదేవి శ్రీదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 12వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం శ్రీ స్వామి వారి కళ్యాణం అత్యంత వైభవంగా భక్తుల కన్నుల పండుగ నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా గణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, హెూమం, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలను వేద పండితులు పోగులకొండ ఆదిత్య శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం దేవాలయ పాలకమండలి స్వామి వార్లను కళ్యాణ వేదిక పైకి తోడుకొని రాగా వేద మంత్రోచ్ఛరణలతో మంగళ వాయిద్యాల చప్పుళ్ల నడుమ స్వామి వారి కళ్యాణం అత్యంత భక్తి శ్రద్ధలతో, భక్తులకు కన్నుల పండుగగా నిర్వహించారు. దేవాదాయ పాలకమండలి సభ్యులు స్వామివార్లకు పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ గంజి అశోక్, ధర్మకర్తలు ఎడవల్లి శివలక్ష్మి, రవ్వ నరేందర్, మల్లం హరి ప్రసాద్, కలువల లింగస్వామి, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరు మల్లేశం**



ఆలేరు మే 7 (నిజం చెపుతాం)మండలంలోని అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం నాడు ఆలేరు సిపిఎం పార్టీ మండల కార్యాలయం లో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరీ మల్లేశం మాట్లాడుతూ మండలంలోని అర్హులైన పేదలందరికీ ఎలాంటి షరతులు లేకుండా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని,ఇందిరమ్మ కమిటీల పేరుతో రాజకీయ జోక్యాన్ని నివారించి అధికారులే అర్హులైన పేదలందరికీ ఇండ్లను ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే రాజీవ్ యువ వికాసం పథకంలో సిబిల్ స్కోర్ చూడడం అనేది నిరుద్యోగులకు స్వయం ఉపాధి పథకం కాకుండా పోతుంది,అధికారులు అట్టి రాజీవ్ వికాస పథకంలో అర్హులైన నిరుద్యోగులకు 6000 కోట్ల రూపాయలతో స్వయం ఉపాధి పథకాన్ని అందిస్తామని చెప్పునే,ఆ పథకంలో సిబిల్ స్కోర్ చూడడం ద్వారా లబ్ధిదారులను సగానికి పైగా తిరస్కరణకు గురి చేసేటట్లు గా ప్రభుత్వ నిబంధన లు లు తీసుకుని వస్తుంది.అట్టి నిబంధనలను తొలగించి లబ్ధిదారులను అన్ని కార్పొరేషన్ల ద్వారా గుర్తించి పారదర్శకంగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దూపటి వెంకటేష్,మండల కార్యదర్శి వర్గ సభ్యులు సూ దగాని సత్య రాజయ్య,పిక్క గణేష్,సంఘీ రాజు మిట్ట శంకరయ్య,చౌడబోయిన యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన విద్యార్థి ని అభినందించిన ఎమ్మెల్యే రాజ గోపాల్ రెడ్డి



మునుగోడు మే 07 (నిజం న్యూస్): రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ పరీక్షలో రాష్ట్రస్థాయి రెండవ ర్యాంకు సాధించిన మునుగోడు పట్టణానికి చెందిన జర్నలిస్టు దుబ్బ విజయభాస్కర్,రాద ల కుమారుడు దుబ్బ సాయి శ్రీ వర్షిత్ ను హైదరాబాదులోని తన నివాసంలో సన్మానించి అభినందనలు తెలిపిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి,పై చదువుల కొరకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా నిర్మొహమాటంగా అడగమని విద్యార్థికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్వాయి జితేందర్ రెడ్డి, ఎండి అన్వర్, పందుల నరసింహ,దుబ్బ ప్రభాకర్ తదితరులు ఉన్నారు...

# సిపిఐ మండల 15వ మహాసభ ఏకగ్రీవం




మునుగోడు మే 07 (నిజం న్యూస్): మునుగోడు మండల కేంద్రంలో సిపిఐ ఆఫీసులో మండల కార్యవర్గ సమావేశం ఉప్పునూతల రమేష్ అధ్యక్షత జరిగింది సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురుజ రామచంద్రం పాల్గొని సిపిఐ మండల 15వ మహాసభ సింగారం గ్రామంలో అధికారికంగా జరపడానికి కార్యవర్గం ఏకగ్రీవ నిర్ణయం జరిగింది. ఈ మహాసభలో భవిష్యత్తు కార్యక్రమాలు అమలు కోసం పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఎలాంటి కొర్రీలు పెట్టకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి హరునికి ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి, బిలాలు, మాజీ జెడ్పిటిసి గోల్కొండ లింగయ్య, కార్యవర్గ సభ్యులు కాయిత వెంకన్న తదితరులు పాల్గొన్నారు...

# ఎఫ్ఎస్సిఏ కమిటీ సభ్యుని కుటుంబానికి ఆర్థిక సహాయం



వలిగొండ మే 7 (నిజం చెపుతాం)గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు ఇటీవలే మరణించిన ఎఫ్ ఎస్ సి ఎ సభ్యుడు, మాజీ అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి కుటుంబాన్ని ఆ సంఘం సభ్యులు బుధవారం పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన కూతురు కొంతం హర్షిత పేరున ఎఫ్ ఎస్ సి ఎ సంఘం తరుపున 87,000/-రూపాయలను ఫిక్సడ్ డిపాజిట్ చేసి వారి కుటుంబానికి అందచేశారు. భవిష్యత్ లో వారి కుటుంబానికి అన్ని విదాల సహాయ సహకారాలను అందిస్తామని, అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ సి ఎ అధ్యక్షులు కొండూరు బాలరాజు, గౌరవ సలహాదారులు పబ్బు ఉపేందర్ బోస్, ప్రధాన కార్యదర్శి గంజి చండిప్రసాద్, కుంభం వెంకటపాపిరెడ్డి, ఐటిపాముల ప్రభాకర్, ఐటిపాముల రవీంద్ర, యానాల సత్యనారాయణ రెడ్డి, కూర శ్రీనివాస్, బోళ్ల నాగరాజు, వెల్లంకి మురళి, కీర్తి రమేష్, పోలేపాక భిక్షపతి, పబ్బు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలలో సమ్మర్ క్యాంపులు సద్వినియోగం చేసుకోవాలి



గరిడేపల్లి మే 7 (నిజం చెపుతాం) గరిడేపల్లి మండలం లోని ప్రభుత్వ పాఠశాలలో సమ్మర్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి పానుగోతు శత్రు నాయక్ తెలిపారు. బుధవారం రోజు ఆయన మాట్లాడుతూ జడ్పీహెచ్ఎస్ గరిడేపల్లి, జెడ్పిహెచ్ఎస్ పొనుగోడు, జడ్పిహెచ్ఎస్ కీతావారిగూడెం లలో సమ్మర్ క్యాంపులు తేదీ: 8-05-2025 నుండి 26-05-2025 వరకు 15 రోజులు నిర్వహించడం జరుగుతుంది. ఈ క్యాంపులో 6 నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల పేర్లను నమోదు చేసుకోగలరు. ఉదయం 8 నుండి 11 గంటల వరకు నిర్వహిస్తారు. ఈ సమ్మర్ క్యాంపులో డ్రాయింగ్, స్పోర్ట్స్, స్పోకెన్ ఇంగ్లీష్, డాన్స్, యోగ, ల పై ప్రత్యేక శిక్షణ 15 రోజులపాటు నిర్వహించే ఈ సమ్మర్ క్యాంపులను విద్యార్థులు ఫ్రీగా వారి పేర్లను సమ్మర్ క్యాంప్ సెంటర్ల దగ్గర నమోదు చేసుకోగలరని ఈ అవకాశం అందరూ విద్యార్థులు సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ఎం సువర్ణ, నర్స కుమారి, సమ్మర్ క్యాంప్ ఇంస్ట్రక్టర్లు, కే ధనమ్మ, అంబేద్కర్, ఏ బాబు సిఆర్పీలు ఆర్ రామకృష్ణ, ఏ అశోక్ కుమార్, జి. వెంకటేశ్వర్లు, వై ఉమా, తదితరులు పాల్గొన్నారు.

# రజక ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షునిగా పగిళ్ల హుస్సేన్ నియామకం

గరిడేపల్లి మే 7 (నిజం చెపుతాం) బుధవారం రోజు రజక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముప్పు భిక్షపతి ఆదేశానుసారం సూర్యాపేట జిల్లా రజక సంక్షేమ సంఘం అనుబంధ ప్రభుత్వ ఉద్యోగ సంఘాల జిల్లా అధ్యక్షునిగా పగిళ్ళ హుస్సేన్ ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా పగిళ్ళ హుస్సేన్ మాట్లాడుతూ రాష్ట్రంలో రజకులు ఎదుర్కొనే సామాజిక, ఆర్థిక, సాంఘిక అసమానతలపై నిరంతరం పోరాటం చేస్తామని, ఈ సందర్భంగా ఆయన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు ముప్పు బిక్షపతి, చేరాల ప్రకాష్ కి మరియు సూర్యాపేట జిల్లా రజక సంక్షేమ సంఘం రాష్ట్ర పొలిటి బ్యూరో సభ్యులు చిలకరాజు శీను కి ధన్యవాదాలు తెలపడం జరిగింది.

# చికాగో అమరు వీరులకు విప్లవ జోహార్లు..



గరిడేపల్లి మే 7 (నిజం చెపుతాం) వెలిదండలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో 139 వ మే డే వార్షికోత్సవం నిర్వహించడం జరిగింది. బుధవారం రోజు ఊరులో భారీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అనంతరం బ్రిడ్జి దగ్గర కామ్రేడ్ వీసాల గోవిందు స్థూపంపై వీసాల బ్రహ్మయ్య జెండా ఎగరేయడం జరిగింది . బస్టాండ్ సెంటర్లో న్యూ డెమోక్రసీ దిమ్మెపై పార్టీ గ్రామ కార్యదర్శి మేకల కనకారావు జెండా ఎగరేయడం జరిగింది. స్కూల్ దగ్గర ఐ ఎఫ్ టి యు దిమ్మపై ఐఎఫ్టియు జిల్లా నాయకులు కామల్ల శ్రీను జెండా ఎగరేయడం జరిగింది. ఊర్లో పార్టీ దిమ్మెపై మాజీ సర్పంచ్ మాశెట్టి అంజయ్య జెండా ఎగరేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య, పార్టీ గ్రామ కార్యదర్శి మేకల కనకారావు, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కామల్ల నవీన్ లు పాల్గొని మాట్లాడుతూ కార్మికులను కట్టు బానిసత్వానికి గురి చేసే లక్ష్యంతో మతోన్మాద ఆర్ఎస్ఎస్, బిజెపి, మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ ల కు వ్యతిరేకంగా మేడే సందర్భంగా కార్మికులకు పోరాడాలని పిలుపునివ్వడం జరిగింది. ప్రభుత్వ రంగ పారిశ్రామల అమ్మకాలను నిలిపివేయాలని, కార్మికులకు కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఉపాధి కార్మికులకు సంవత్సరానికి 100 రోజుల పనిని కల్పించాలని, కార్మిక వర్గానికి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేయాలని, గ్రామపంచాయతీ లో మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి సకాలంలో కార్మికులకు జీతాలు ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మతోన్మాద బిజెపి మోడీ అమిత్ షా, ప్రభుత్వం అడవిలో ఉన్న విలువైన కనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడానికి ఆపరేషన్ కగార్ పేరుతో అడవిలో నివసిస్తున్న అమాయకమైన ఆదివాసీల ఆనానికి పాల్పడుతుందని ఇది రాజ్యాంగ విరుద్ధమని అన్నారు దీనిని వ్యతిరేకించిన విప్లవకారులను మావోయిస్టులను, అంతమందిస్తున్నారని విమర్శించారు. మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపి ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని అన్నారు. నాలుగు లేబర్ కోడ్ ల వ్యతిరేకంగా ఈనెల 20వ తారీఖున జరగబోయే దేశ సార్వత్రిక సమ్మెను కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాల్సిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి, మా చిట్టి అంజయ్య, సిహెచ్ పెద్ద సాంబయ్య, అరుణోదయ జిల్లా నాయకులు గండు నాగేశ్వరరావు చామకూరి వెంకటి, సిహెచ్ నారాయణ, గండు నగేష్, సిహెచ్ పర్వతాలు, సిహెచ్ పెద్ద సాంబయ్య, వీసాల బ్రహ్మయ్య ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు కామల్ల శ్రీను, అఖిలభారత రైతు కూలీ సంఘం నాయకులు చింతమల్ల అంజయ్య, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా నాయకులు వల్లపు దాస్ నరేష్, వల్లపుదాస్ వెంకటి, సిహెచ్ లక్ష్మయ్య, గండు మల్లయ్య, గండు రాంబాబు, పోటు మంగమ్మ, వల్లపుదాసు సంతోష్, జీలకర్ర ముత్తయ్య, సువార్త, రూప, నాగయ్య, నరసయ్య, లక్ష్మి, కళ్యాణి, మేకల రాజేశ్వరి, గండు చంద్రకళ, పిల్లుట్ల రామయ్య, కే ధమాస్, పి డి ఎస్ యు నాయకులు కామల్ల ఉదయ్, కే అభి, కారంగుల నరేష్, కారంగుల సైదులు, నరహరి, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు ప్రారంభం...



నేరేడుచర్ల మే, 7/నిజం చెపుతాం న్యూస్ : నేరేడుచర్ల మండల పరిధిలోని పులగం బండ తండా గ్రామపంచాయతీ బుధవారం రోజు ఉపాధి హామీ పనులు ప్రారంభం తండాలోని ఉపాధి కూలీలుకు ఉపాధి హామీ మేట్స్ కొలతల ప్రకారం ప్రతి ఒక్క ఉపాధి హామీ కూలీలకు పని కల్పించారు ఉపాధి హామీ కూలీలు తండాలో పనులు చేపట్టారు. కూలీల ఎండ వేడిమి తట్టుకోలేక ఉపాధి హామీ కూలీలకు ప్రతి ఒక్కరు ఎనర్జీ గా ఉండాలని ఓ ఆర్. ఎస్. ప్యాకెట్లు ను రామావత్ పాండు నాయక్ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్త జ్యోతి ఉపాధి హామీ మెట్ రామావత్ సైదా,కోటి, నాగు లక్ష్మి, తదితర ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# న్యాయవాదుల రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి....



నేరేడుచర్ల, మే 7 నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్లలో లాయర్స్ యూనియన్ సూర్యాపేట జిల్లా నాయకుడు చిత్రం విశ్వనాథం బుధవారం సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 10, 11 తేదీలలో మంచిర్యాలలో జరిగే న్యాయవాదుల రాష్ట్రస్థాయి శిక్షణ తరగులును జయప్రదం చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా నాయకుడు, ప్రముఖ న్యాయవాది చిత్రం విశ్వనాథం బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ శిక్షణా తరగతుల్లో నూతన చట్టాలపైన అవగాహన తరగతులు జరుగుతాయన్నారు. నిరంతరం కేసుల పరిష్కారం కోసమే కాకుండా వృత్తికి సంబందించి నైపుణ్యాల అధ్యయనం, సమాజ అధ్యయనం కూడా ముఖ్యమేనని అన్నారు. న్యాయవాదుల తమ వృత్తి నైపుణ్యతను పెంపొందించుకోవడానికి అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి

హుజూర్ నగర్ మే 7 నిజం చెపుతాం న్యూస్ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా హుజూర్నగర్ లో జరిగిన ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ %ఐ% వాసవి వనిత క్లబ్ లెజెండ్ వారి ఆధ్వర్యంలో అభిషేకము పూజలు నిర్వహించారు ఈ పూజకు హాజరైన వారు వాసవి క్లబ్ అధ్యక్షుడు కరాలపాటి పాపారావు ప్రధాన కార్యదర్శి వీరవల్లి వెంకటేశ్వర్లు కోశాధికారి ఉప్పల వెంకటేశ్వర్లు వాసవి వనిత క్లబ్ లెజెండ్ అధ్యక్షురాలు పోలిశెట్టి ఝాన్సీ రాణి ప్రధాన కార్యదర్శి తిపిరిశెట్టి ప్రవళిక హరీష్ కోశాధికారి కొండా లీల పోలిశెట్టి వెంకటేశ్వర్లు మాశెట్టి అనంతరాములు పోలిశెట్టి నరసింహారావు మట్టపల్లి వెంకటనారాయణ గుండా శ్రీనివాసరావు ఓరుగంటి మట్టయ్య ఊరె వెంకయ్య ఓరుగంటి నరసింహారావు స్వామి గోపి సతీష్ చిరంజీవి బూరుగు శీను ప్రవీణ చిలంచర్ల గీత ఆనంద్ చేపూరి పావని సోమిశెట్టి స్రవంతి భూపతి శృతి ఆరేటి వెంకటలక్ష్మి చల్లా నిత్యశ్రీ సుభాషిని కృష్ణవేణి భూపతి వరలక్ష్మి కృష్ణవేణి పద్మ హాలో భవాని భాగ్య మౌనిక తదితరులు పాల్గొన్నారు

# ఎర్ర జెండా రాజ్యం రావడం ఖాయం





**- భవిష్యత్తు కమ్యూనిస్టులదే**
**- పెట్టుబడిదారీ విధానం పతనం కాక తప్పదు**
**- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్**

గరిడేపల్లి మే 7 (నిజం చెపుతాం) దేశ భవిష్యత్తు కమ్యూనిస్టులపై ఆధారపడి ఉందని, రానున్న రోజుల్లో ఎర్ర జెండా కు పూర్వ వైభవం రావడం ఖాయమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. బుదవారం రోజు గరిడేపల్లి మండలం రంగాపురం గ్రామంలో వెలిదండ, రంగాపురం గ్రామాల సిపిఐ శాఖా మహాసభ తిరగమళ్ళ కిరణ్, మామిడి శ్రీనివాస్ అధ్యక్షుతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ పెట్టుబడి దారి విధానం పతనం ఖాయం అనిఅన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి, ప్రభుత్వము, పెట్టుబడిదారులకు, అధికారం లో వున్న పెద్దలకు అనుకూలమైనటువంటి నిర్ణయాలు చేస్తూ, పేదలను విస్మరిస్తున్నారని ఆయన విమర్శించారు. దేశంలోని మతోన్మాద శక్తులు బిజెపి దాని అనుబంధ సంఘాలు అధికారంలో ఉండటం వల్ల మైనార్టీ మతాలపై రోజు రోజుకు తీవ్రమైన దాడులు పెరుగుతున్నాయని అన్నారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన ఆర్థిక విధానాలను అమలు చేస్తూ దేశాన్ని బ్రష్టు పట్టిస్తున్నారని వారు విమర్శించారు. రాష్ట్రంలో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీని కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేదని అన్నారు. అత్యంత నిరుపేదలైన వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12,000 రూపాయల ఇస్తామని, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని, విద్యా, ఉద్యోగ నియమకాలను పూర్తి చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నప్పటికీ ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదని వెంటనే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రైతులందరికీ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని మాటలకే పరిమితమైందని చాలా మంది రైతుల రుణాలు మాఫీ చేయలేదు అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రెండు లక్షల పైన ఋణం తీసుకున్న వారివి కూడా వారి ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల రూపాయల వరకు మాఫీ చేసి ఇచ్చిన హామీ ని నెలబెట్టుకోవాలని ఆయన అన్నారు. అంతకు ముందు గ్రామం లో పెద్ద ఎత్తున మేడే ర్యాలీ నిర్వహించి పార్టీ దిమ్మెలపై ఎర్రజెండాలను ఎగుర వేశారు. ఈ మహాసభ లో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పోటు పూర్ణచంద్రరావు,కడియాల అప్పయ్య, ఎడ్ల అంజిరెడ్డి, మామిడి శ్రీనివాస్, ప్రధాని సైదులు, కట్ట అశోక్, సుందరయ్య, పోటు కృష్ణ బాబు, రాజా, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



హుజూర్ నగర్ మే 7 నిజం చెపుతాం న్యూస్ మండల విద్యాధికారి భూక్య సైదా నాయక్మే 8వ తేదీ నుండి 23వ తేదీ వరకు హుజూర్ నగర్ లోనిప్రభుత్వ ఉన్నత పాఠశాల,బాలికల ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ భూక్యా సైదా నాయక్ తెలిపారు.హుజూర్ నగర్ మండల పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన6 వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ చదువుతున్నవిద్యార్థులు ఈ వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొనాలని తెలిపారు.ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుంచి 11 గంటల వరకు ఈ శిక్షణ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు.ఈ శిబిరంలో డాన్స్ డ్రాయింగ్ వాలీబాల్ వ్యక్తిత్వ వికాసం స్పోకెన్ ఇంగ్లీష్ తదితర అంశాలపై నిపుణులచే శిక్షణ ఇప్పించడం జరుగుతుందని తెలిపారు.శిక్షణ శిబిరానికి వచ్చే విద్యార్థులకు స్నాక్స్ కూడా అందచేస్తామని తెలిపారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# వాసవి మాత జయంతి వేడుకలు...



నేరేడుచర్ల మే, 7/ నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల వాసవి , వనితా క్లబ్ ల ఆధ్వర్యంలో వాసవి మాత జయంతిని స్థానిక అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు, వాసవి మాతకు ప్రత్యేక అభిషేకాలు కుంకుమ పూజ గోపూజ నిర్వహించి తీర్థప్రసాద వితరణ చేశారు అనంతరం ప్రధాన కూడలి వద్ద చలివేంద్రం లో తవిడిశెట్టి రామ నరసయ్య అయిత ముత్తయ్యల జ్ఞాపకార్థం అయిత శంభులింగం ఉదయలక్ష్మి కృష్ణ సుమంతు ముక్క ప్రదీప్ జ్యోతిర్మాయిలు పులిహోర మంచినీరు మజ్జిగ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, డిస్ట్రిక్ట్ పిఆర్ఓ గారిణెఅరుణకుమారి, జిల్లా ఆరోగ్య శిబిరాల ఇన్ చార్జి రాచకొండ శ్రీనివాసరావు, పండుగలు సాంప్రదాయాల జిల్లా ఇన్ చార్జి వీరవల్లి శ్రీలత, జిల్లా వాసవి మాత పారాయణం ఇన్ చార్జి కందిబండ వాసంతి, డిస్ట్రిక్ట్ చైర్మన్ కొత్త లక్షణ్, జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీనరసింహారావు, వాసవి క్లబ్ అధ్యక్షుడు అయిత కృష్ణ సుమంత్, ప్రధాన కార్యదర్శి గారిణె వాసు,వనిత క్లబ్ అధ్యక్షురాలుగరిణె జ్యోతి, ప్రధాన కార్యదర్శి చెరుకు కవిత, మాశెట్టి సైదయ్య, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, ఊటుకూరి నటరాజ్, పాల్వాయి గోపాలకృష్ణ, అనంతల సత్యనారాయణ, కందిబండ హరి, పైడిమర్రి వాసు, చందా కిషన్, కందిబండ నర్మదా, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అల్లూరి సీతారామరాజు వర్ధంతి



నేరేడుచర్ల మే,7 నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల పట్టణ ప్రధాన కూడలిలో ఘనంగా అల్లూరి సీతారామరాజు వర్ధంతి స్వాతంత్ర సమరంలో ఆంగ్లేయులతో పోరాడి వారికి కంటిమీద కునుకు లేకుండా చేసిన అగ్గిపిడుగు అల్లూరి సీతారామరాజు 101 వర్ధంతిని బుధవారం నేరేడుచర్ల బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలీ వద్ద అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. మన్యం ప్రజలను చేరదీసి వారిని చైతన్య పరచి తెల్లదొరలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని నడిపిన గొప్ప వ్యక్తి సీతారామరాజు అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా అద్యక్షుడు చిలకరాజు శ్రీను, నాయకులు కొమర్రాజు వెంకట్, బత్తిని శ్రీనివాస్, సీఐటీయు మండల కార్యదర్శి నీలా రాంమ్మూర్తి, కార్మిక సంఘం నాయకుడు ఆనగంటి మీనయ్య, ఎర్రమళ్ళ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**- డీఎస్పీ శ్రీధర్ రెడ్డి.**
**- ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదిన వేడుకలు-**
**- కోదాడ రామాలయంలో డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, రూరల్ సీఐ రజిత రెడ్డి ప్రత్యేక పూజలు-**

కోదాడ, మే 07 (నిజం చెపుతాం)కోదాడ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి, రూరల్ సిఐ రజిత రెడ్డి లు అన్నారు. బుధవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదినం సందర్భంగా పట్టణంలోని స్థానిక కోదండ రామస్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు వారు ముఖ్య అతిథిలుగా హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి కరుణ కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రజల మధ్య మమతానురాగాలు, పరోపకారం భావాలు పెరుగుతాయి అన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని తిరొక్క పూలతో పుష్పాలంకరణ చేసి అందంగా అలంకరించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు. కాగా ఆలయానికి వచ్చిన భక్తులకు నాగు బండి. వీరయ్య, భద్రమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యర్ర. వెంకటనారాయణ జ్ఞాపకార్థం వేలాది మంది భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని రూరల్ సీఐ రజిత రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు నాగు బండి రంగా, జ్యోతి, యర్రా భారతమ్మ, యర్రా. శ్రీనివాసరావు,జ్యోతి, చంద్రశేఖర్,అనూష,యర్ర వశిష్ట, గాయత్రి, విదిగ్న చారుహాసిని, పైడిమర్రి సత్తిబాబు, పైడిమర్రి. వెంకటనారాయణ, దేవాలయ కమిటీ సభ్యులు గరిడేపల్లి. లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్ పాకిస్తాన్ దేశస్తులు ఎవరైనా ఉంటే వెంటనే చర్య తీసుకోవాలి

**- వారిని గుర్తించి వారి దేశాలకు పంపించాలని డిమాండ్.**
**-బిజెపి మండల అధ్యక్షులు పారేలి మహేష్.**



చిలుకూరు మే 07:( నిజం చెపుతాం )భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వం పిలుపుమేరకు సూర్యాపేట జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు చెల్లా శ్రీలత రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మండల బిజెపి ఆధ్వర్యంలో చిలుకూరు తాసిల్దార్ గారికి మెమోరండం అందించారు.అక్రమంగా చొరబడిన బంగ్లాదేశ్ రోహింగాలు పాకిస్తాన్ దేశస్తులు ఎవరైనా మన మండలంలో ఉంటే వారిని వెంటనే గుర్తించి వారిపై చర్యలు తీసుకొని వారి వారి దేశాలకు పంపించాలని అంతేకాకుండా పాకిస్తాన్ ఉగ్రవాద దాడిని ప్రతి ఒక్క భారతీయుడు ప్రజలు ప్రజాస్వామికవాదులు అందరూ ఖండించి మన దేశ రక్షణ దళానికి అండగా నిలవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో. బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పారెల్లి మహేష్ సీనియర్ నాయకులు మునుగంటి నాగాచారి వెంకన్న మీసాల మట్టయ్య బట్టు పంతు వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# 11 నుంచి తుర్కపల్లి భూలక్ష్మి మాత జాతర మహోత్సవము

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 07(నిజం చెపుతాం)నారాయణఖేడ్ మండలం తుర్కపల్లి గ్రామంలో భూలక్ష్మి మాత జాతర మహోత్సవము ఈనెల 11 ఆదివారం నుండి జాతర నిర్వహించనున్నారు ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు 11న ఉదయం 6 గంటలకు అభిషేకం భూలక్ష్మి దేవి పూజ,నైవేద్యాలు సమర్పణ, సాయంత్రం 4 గంటలకు ఎడ్ల బండ్లు ఆలయం చుట్టూ ప్రదక్షిణాలు చేస్తారు, రాత్రి 8 గంటలకు బోనాల ఊరేగింపు, భజన కీర్తనలు ఉంటాయి సోమవారం ఉదయం పాచిబండ్ల ప్రదక్షిణలు ఊరేగింపు, 9 గంటల నుండి అన్నదాన కార్యక్రమం సాయంత్రం 4 గంటలకు కుస్తీ పోటీలు నిర్వహించనున్నారు ఈ జాతర మహోత్సవానికి మనూర్ మండలం ఎల్గోయి గ్రామం నుండి భక్తులు పెద్ద ఎత్తున వస్తారని భూలక్ష్మి మాత గారి తల్లి గారు అయినటువంటి ఎల్గోయి గ్రామం వారిదే తొలి పూజ నిర్వహించి ఓడి బియ్యం నైవేద్యం సమర్పిస్తారు బండ్ల ప్రదక్షిణలలో కూడా తొలి ప్రాధాన్యత ఎల్గోయి గ్రామం వారికె ఉంటుంది కామారెడ్డి జిల్లా ధర్మరంకు చెందిన బండ్లు కూడా ఈ జాతర ప్రదర్శనలో పాల్గొనడం చాలా విశేషం.తుర్కపల్లి లో పూర్వకాలం నుండి దాదాపు 500 సంవత్సరాల క్రితం స్వయంభువుగా భూలక్ష్మి అమ్మవారు వెలిసినట్లు పూర్వీకుల ద్వారా తెలుస్తుంది జాతర ఉత్సవాలను పురస్కరించుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



# నూనె గింజల ఉత్పత్తిని పెంచాలి...





**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి మే 07 ( నిజం చెపుతాం)జిల్లాలో నూనె గింజల ఉత్పత్తిని పెంచాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మంగళ వారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ అమలుపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ మిషన్ ప్రధాన ఉద్దేశ్యం దేశీయంగా తినదగిన నూనె గింజల ఉత్పత్తిని ప్రోత్సహించడం ద్వారా దిగుమతులపై ఆధారాన్ని తగ్గించాలని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ మాట్లాడుతూ మద్దూరు, దామరగిద్ద, మక్తల్ మండలాల్లో ఉన్న రైతు ఉత్పత్తిదారుల సంఘాల సహకారంతో సుమారు 1500 హెక్టార్లలో (పల్లీ) వేరుశెనగ సాగును ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. ఈ ఉద్దేశంతో రైతులకు నాణ్యమైన విత్తనాల సరఫరా, ఉత్పాదకత పెంపునకు శిక్షణా కార్యక్రమాలు, కృషి విజ్ఞాన కేంద్రాల ద్వారా ఫార్మర్ ఫీల్డ్ స్కూల్స్ నిర్వహించనున్నట్లు వివరించారు. అలాగే మైక్రో ఇరిగేషన్ (స్ప్రింక్లర్లు) ఏర్పాటు కోసం ఉద్యానవన శాఖ సహకారం అవసరమని, అలాగే ఆయిల్ ప్రొడక్షన్ యూనిట్ల ఏర్పాటుకు ఆర్థిక సహాయం అందించేందుకు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ మద్దతు ఇవ్వాలని జాన్ సుధాకర్ విజ్ఞప్తి చేశారు. ఆయా ప్రతిపాదనలపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, అవసరమైన అన్ని రకాల సహాయాన్ని డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ అందించేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ విజయ్ కుమార్, ఇరిగేషన్ ఈ ఈ బ్రహ్మానందరెడ్డి, నారాయణపేట వ్యవసాయ అధికారులు, మద్దూరు, దామరగిద్ద, మక్తల్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, ఎఫ్ పీ వో ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతుల ఉసురు పోసుకుంటున్న కాంగ్రెసు ప్రభుత్వం

**- దళారీలకు స్వర్గధామం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో దిన దిన గండంగా మారిన రైతాంగం పరిస్థితి,**

**- బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి.**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మే 7 ( నిజం చెబుతాం )బుధవారం ఘట్కేసర్ మండలంలోని ఎదిలాబాద్ వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి అరికారులు కాంగ్రెస్ నేతల అలసత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన భూమిని చీల్చి అనేక ప్రకృతి విపత్తులను క్రిమి కీటకాలను ఎదుర్కొని పంటను పండించిన రైతన్నకు మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయాల్సిన ప్రభుత్వం ప్రతిసారి దొంగబుద్ధిని ప్రదర్శించడం పరిపాటిగా మారింది పూర్తిగా ఎండబోసిన వడ్లను మళ్లీమళ్లీ ఎండబోయాలని చెబుతూ పంట కొనుగోలు మాత్రం జాప్యం చేస్తున్న అధికారులు చోద్యం చూస్తున్న అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు ఈ తీవ్ర జాప్యం వల్ల అకాల వర్షాలకు వడ్లు తడుస్తూనే ఉన్నాయి, మళ్లీ వాటిని యంత్రాల ద్వారా ఆరబెట్టాలనే ప్రభుత్వ నిబంధన అధికారుల ఆదేశాలు మతిలేనివి, పంట కొనుగోలను ఎగవేసే దుర్బుద్ధి జాప్యం వల్ల నీరసించిన రైతన్న దళారులకు తన శ్రమను తక్కువ రేటుకే అమ్ముకునేలా అధికారుల చర్యలు కనిపిస్తున్నాయి ఇప్పటికైనా కళ్ళు తెరిచి రైతన్నల కష్టాన్ని సరైన విలువ మద్దతు ధర చెల్లించి తక్షణమే కొనుగోలు చేయాలి.

# వేసవి శిబిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

నారాయణపేట జిల్లా ప్రతినిధి మే 07 ( నిజం చెపుతాం)జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గ్రౌండ్ ఉన్నత పాఠశాలలో ప్రారంభమైన వేసవి శిబిరాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శిబిరానికి వచ్చిన విద్యార్థులతో మాట్లాడారు. శిబిరంలో ఉపాధ్యాయులు ఏమేమి నేర్పిస్తున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. శిబిరానికి వచ్చే విద్యార్థులకు యోగా తో పాటు ఆంగ్లం, గణితము, భౌతిక శాస్త్రంపై మంచి పట్టు వచ్చేలా తర్ఫీదు ఇవ్వాలని అక్కడి ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా తొమ్మిదో తరగతి ఉత్తీర్ణత సాధించి పదో తరగతి కి వెళ్లే విద్యార్థులకు ఆయా సబ్జెక్టులలో సామర్థ్యాన్ని పెంచేలా ఇప్పటి నుంచే శిక్షణ ఇవ్వాలన్నారు. విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంచాలన్నారు. శిబిరంలో రోజూ వారీగా ఏ ఏ



అంశాలలో శిక్షణ ఇచ్చారనే విషయాలను రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. అలాగే ఈ 15 రోజుల పాటు క్రమం తప్పకుండా తగిన ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆమె సూచించారు.

# ఎల్.టి. లైన్ నూతన విద్యుత్ కనెక్షన్ పొందే వినియోగదారుల క్యాటగిరి వివరాల పట్టిక

**- విద్యుత్ శాఖ ఎస్.ఈ. వెంకటరమణ.**



నారాయణపేట జిల్లా ప్రతినిధి మే 07 ( నిజం చెపుతాం)విద్యుత్ కనెక్షన్ తీసుకునే విద్యుత్ వినియోగదారులకు నూతన ఇంటి నిర్మాణానికి, వ్యాపార సముదాయం, ఇతర విద్యుత్ వాడకానికి కొన్ని పరిమితుల తో కూడిన తరగతులను బట్టి వాటికి వేరు, వేరుగా ఫీజులను విద్యుత్ కంపెనీలు టి.జీ.ఎస్.పి.డి.సి.ఎల్. నిర్ణయించిన క్యాటగిరిల వాటి వివరాలను ఎస్.ఈ. వెంకటరమణ నారాయణపేట జిల్లా ప్రజలకు సూచించారు. డోమెస్టిక్ ఇంటి వాడకానికి 1000 వాట్స్, రూ. 1425 మొత్తం అధనపు ఫీజు తో క్యాటగిరి-1, క్యాటగిరి -2 వ్యాపార సముదాయానికి 1000వాట్స్ - కమర్షియల్ రూ. 2050, క్యాటగిరి -3 ఇండస్ట్రీలకు 1హేచ్.పి. రూ.1450, క్యాటగిరి -4 కాటేజ్ ఇండస్ట్రీ - 1హేచ్.పి. రూ.1450, క్యాటగిరి -5 వ్యవసాయ రంగం 1-హేచ్.పి. రూ. 1010, క్యాటగిరి -6 ఏ. 1000వాట్స్ - వీధి దీపాలు రూ. 2050, క్యాటగిరి 6-బి. వాటర్ వార్క్ పి.డబ్ల్యు.ఎస్. 1హేచ్.పి. రూ. 1750, క్యాటగిరి -7 జనరల్ పర్పస్ 1000వాట్స్ రూ.2050, క్యాటగిరి -8 టెంపరరీ సప్లయ్ రూ.50, క్యాటగిరి - 9 ఈ.వి. చార్జింగ్ స్టేషన్ 1000వాట్స్ 2050 డి.డి. రూపంలో ఆపరేషన్ డి.ఈ. నారాయణపేట టి.ఎస్.ఎస్.పి.డి.సి.ఎల్. పేరు తో బ్యాంకు లో డబ్బు లు కట్టి మా దగ్గర ఉన్న కస్టమర్ సర్వీస్ సేంటర్ లో మీ ఇంటి డాక్యుమెంట్ లు, వ్యాపారానికైతే వాటికి సంబంధించిన డాక్యుమెంట్లు వివరాలు పోందు పర్చి మా సి.ఎస్.సి. సెంటర్ లో ఇవ్వాలన్నారు. మీటర్లు మా సిబ్బంది మీ ఇంటికి వచ్చి ఫిట్టింగ్ చేస్తారని, విద్యుత్ వినియోగదారులు నేరుగా మీటర్ కోసం మధ్యధళారులను సంప్రదించాల్సిన పని లేదని ఎస్.ఈ. వెంకటరమణ కోరారు.

# 20న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె: సీఐటీయూ




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 07 (నిజం చెపుతాం):-కేంద్రం అవలంబించే కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ లేబర్ కోడ్ రద్దు చేయాలని కోరుతూ మే 20న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ పిలుపునిచ్చారు. బుధవారం నిజామాబాద్ కార్యాలయంలో గోడ ప్రతులను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి కార్మికులను మోసగించే 4 లేబర్ కోడ్లను తీసుకొచ్చారన్నారు.

# మాదక ద్రవ్యలు మరియు కల్తీ కళ్ళు పై ప్రజలకు అవగాహనా సధస్సు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 07 (నిజం చెపుతాం):- నిజామాబాద్ రూలర్ లో గల ఖానాపూర్ : డివిజన్ 1లో మొట్టమొదటిసారిగా తెలంగాణ యాంటీ నార్కోటెక్స్ బ్యూరో వారు ఖానాపూర్ లో హైదరాబాద్ నుంచి పోలీస్ డిపార్ట్మెంట్ అధికారులు, అదేవిధంగా రూలర్ పోలీసు శాఖ అధికారులు, జిల్లా ఎక్స్ఛేంజ్ డిపార్ట్మెంట్ మేడం, మెడికల్ డాక్టర్ తదితరుల ఆఫీసర్లు వచ్చి కల్తీకల్లు డ్రగ్స్ చెడు అలవాట్ల మీద అవగాహన సదస్సు నిర్వహించి యువకులకు క్రీడ కిట్స్ అందించడం జరిగింది. చాలా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం పోలీస్ డిపార్ట్మెంట్ వారికి సన్మానం చేయడం జరిగింది

# 7లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ : కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 07 (నిజం చెపుతాం):- జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటికే 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. బుధవారం వివిధ కొనుగోలు కేంద్రాలు తనిఖీ చేశారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలిస్తున్నందున ఎక్కడ కూడా జాప్యం జరుగకుండా చూడాలన్నారు. రైతులు ఇబ్బందులకు గురికాకూడదని, నిర్ణీత గడువులోగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా పూర్తయ్యేలా చూడాలన్నారు.

# 'కార్పొరేట్ల కోసమే విద్యుత్ సవరణ : బిల్లు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 07 (నిజం చెపుతాం):-భారత వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పనంగా అప్పజెప్పే కుట్రలు కుతంత్రాలు మోడీ సాగించాడని.. అందులో భాగంగానే 3 రైతు వ్యతిరేక విద్యుత్ సవరణ బిల్లును ముందుకు తీసుకొచ్చారని రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు దేవారాం అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలన్నారు. యమ్ ఎస్ పీ గ్యారెంటీ చట్టాన్ని వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేశారు.

# మండల తహసిల్దారుకు వినతి పత్రం...




గండిపేట్, మే 7 (నిజం చెపుతాం): మనదేశంలో కొన్ని సంవత్సరాలుగా పాకిస్తాన్, బర్మా, బంగ్లాదేశ్ రోహింగ్యాలు లాంటి చొరబాటుదారులు మన దేశ శాంతి భద్రతలకు భంగం కలిగిస్తూ జీవిస్తున్నారని కార్వాన్ నియోజకవర్గం బిజెపి కన్వీనర్ ఆకుల గోవర్ధన్ రావు, లంగర్ హౌస్ డివిజన్ అధ్యక్షులు డి. శ్రీకాంత్ రావు లు అన్నారు. ఇలాంటి చొరబాటుదారులపై తక్షణమే విచారణ జరిపి దేశ బహిష్కరణ చేయాలని కోరుతూ బుధవారం మధ్యాహ్నం లంగర్ హౌస్ లో గోల్కొండ మండల తహసిల్దార్ అధికారి అహల్యాకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాకిస్తాన్, బర్మా, బంగ్లాదేశ్ రోహింగ్యాలు మన కార్వాన్ నియోజకవర్గంలో ఉన్నారని వెంటనే తనిఖీలు చేపట్టి వారిని, వారి వారి దేశాలకు పంపించాలని వారు ఈ సందర్భంగా తహసిల్దార్ ను కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ పార్లమెంటు కన్వీనర్ ఇంద్రసేనారెడ్డి, డిజివర్ సింగ్, ఉదయ్, బాల ప్రసాద్, వినయ్ సింగ్, రాజేందర్, శివ యాదవ్, బాలు, శ్రీనివాస్, కార్వాన్, జియాగూడ అధ్యక్షులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఘనంగా అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి వేడుకలు

కేశంపేట ఏప్రిల్ 07(నిజం చెపుతాం) కేశంపేట మండల కేంద్రంలో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించినారు ఈ సందర్భంగా బీజేవైఎం రంగారెడ్డి జిల్లా ఆధికార ప్రతినిధి మల్తూంకర్ శివాజీ ఈసందర్భంగా శివాజీ మాట్లాడుతూ ఆలూరి సీతారామరాజ్ వందేమాతరం నినాదంతో తెల్లదొరల చేతిలో దోపిడీకి గురువుతున్న గిరిజనులను ఏకం చేసి బ్రిటీషు వారి గుండెల్లో గుబులు పుటించి భారతదేశం లో బ్రిటిష్ దుర్మార్గులను వ్యతిరేకించి మన్యం ప్రాంతంలోని గిరిజనులను చేతన్యం పరిచి సమీపంలో ఉన్న అన్ని పోలీసు స్టేషన్ లపై దాడులు చేసి ప్రతి ఒక స్వాతంత్ర్య ఉద్యమకారులకు ఆయుధాలు అందించి బ్రిటిష్ వారిని ముప్పు తిప్పలు పెట్టిన వీరుడు ఆలూరి సీతారామరాజు అని అన్నారు, అల్లూరి సీతారామరాజు సేవలు చిరస్మరణీయం అని అన్నాడు. ఈకార్యక్రమంలో గడ్డమిది రాములు ,తిరుమణీ




మణికంఠ,నక్క శ్రీనివాస్,బాలస్వామి,పల్లది శ్రీనివాస్,లిక్కి ఆంజనేయులు,శివ గౌడ్, చంద్రశేఖర్, కాకునూర్ రాజు,దిద్యల రవిచారి ,భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

# రవీందర్ యాదవ్ కు పార్టీలో సముచిత స్థానం రాజకీయంగా రానున్న రోజుల్లో మంచి భవిష్యత్ ఉంది...

శేరిలింగంపల్లి, మే 07 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్న తీరు అద్భుతం మాజీ మంత్రి హరీష్ రావు ప్రశంసలు. రానున్న పదవుల పంపకాల్లో సముచిత స్థానం దక్కుతుంది. మర్యాదపూర్వకంగా కలిసిన రవీందర్ యాదవ్. సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి. పార్టీ గెలుపు కోసం నిరంతరం శ్రమిస్తాం. ఏ బాధ్యత ఇచ్చినా సంతోషంగా పని చేస్తాం. మళ్లీ అధికారంలోకి తీసుకురావడమే మా లక్ష్యం భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ వెల్లడి. ఉద్యమ స్ఫూర్తితో శేరిలింగంపల్లిలో పార్టీ కోసం ముందుండి పోరాడాలని బీఆర్ఎస్ నేత రవీందర్ యాదవ్ కు మాజీ మంత్రి, భారాస సీనియర్ నేత హరీష్ రావు సూచించారు. పార్టీలో మంచి భవిష్యత్ ఉంటుందని, త్వరలో జరిగే పదవుల పంపకాల్లో అవకాశం దక్కనుందని వెల్లడించారు. హైదరాబాద్ లోని హరీష్ రావు నివాసంలో ఆయనను రవీందర్ యాదవ్. మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సైతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యేతో జరిగిన వివాదం నాటి సంఘటనలను గుర్తు చేసుకున్నారు. రవీందర్ యాదవ్ ముందుండి పోరాడారని హరీష్ రావుకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వివరించారు. స్థానికంగా మంచి పేరున్న యువనేతగా రవీందర్ యాదవ్ ఎదుగుతున్నారని కొనియాడారు. అనంతరం మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.. శేరిలింగంపల్లిలో భారాస పార్టీనే రానున్న ఎన్నికల్లో విజయం సాధిస్తుందన్నారు.



శేరిలింగంపల్లిలోని ఉద్యమకారులకు అన్యాయం జరిగిందని, మరోసారి అలాంటి పొరపాట్లు జరగవని వెల్లడించారు. ప్రజా సమస్యలపై పోరాడాలని రవీందర్ యాదవ్ కు సూచించారు. త్వరలోనే గుడ్ న్యూస్ ఉంటుందని చెప్పారు. పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్న తీరు అద్భుతమని ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. పార్టీ కార్యక్రమాలను మరింత ప్రజల్లోకి తీసుకువెళ్లనున్నట్లుగా తెలిపారు. పార్టీ గెలుపు కోసం నిరంతరం శ్రమిస్తామని స్పష్టం చేశారు. ఎంత మంది పార్టీలు మారినా రానున్న అన్ని ఎన్నికల్లో భారాస గెలుపును ఎవరూ ఆపలేరని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీ ఏ బాధ్యత ఇచ్చిన సంతోషంతో పని చేస్తామని వెల్లడించారు.

# పనులు సకాలంలో పూర్తి చేయాలి...

**- మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి..**

మాడ్గుల మే 07 (నిజం చెపు తాం):మాడ్గుల మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణాన్ని నాణ్యత ప్రమాణాలతో సకాలంలో పూర్తిచేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కిషన్ రెడ్డి అన్నారు. బుధవారం తాసిల్దార్ వినయ్ సాగర్,మండల ఇన్ చార్జి అభివృద్ధి అధికారి వేజన్నతో ఆయన కలిసి ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణాన్ని పర్యవేక్షించి నాణ్యత ప్రమాణాలతో సకాలంలో పూర్తి చేయాలని డిప్యూటీ హౌసింగ్ ఏఈ సురేష్ కు చరవాణిలో సూచించినట్లు ఆయన తెలిపారు.అదేవిధంగా మండలానికి మంజూరైన 700 ఇండ్లను సత్వరమే పూర్తయ్యే విధంగా గృహ నిర్మాణ శాఖ డిప్యూటీ




ఏఈ సురేష్ చొరవ చూపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు చందు నాయక్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లాల ముగ్గురు బైక్ దొంగల అరెస్ట్

**- పరారీలో మరో ఇద్దరు దొంగలు**

**- 12 ద్విచక్ర వాహనాలు స్వాధీనం**

జన్నారం, మే 7 , (నిజం న్యూస్): అంతర్ జిల్లాల్లో ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు దొంగలను అరెస్ట్ చేసినట్లు మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ తెలిపారు. మంచిర్యాల జిల్లా జన్నారం పోలీస్ స్టేషన్ ఆవరణలో బుధవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల కేంద్రంలోని ఉడిపి హెూటల్ వద్ద తమ ఏసీపీ, సీఐ ఆదేశానుసారం ఎస్సై, పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా, ప్యాషన్ ప్రో మోటార్ సైకిల్ పై వచ్చిన నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన బత్తుల పరమేష్, రెంకల నరేష్ లను పట్టుకున్నారన్నారు. ఆ ఇద్దరిని విచారించగా, తాము జన్నారం మండలంలోని కలమడుగు గ్రామానికి చెందిన లావుడియ హరికృష్ణతో కలిసి ద్విచక్ర వాహనాలను దొంగలించినట్లు ఒప్పుకున్నారన్నారు.ఆ ముగ్గురు దొంగలతో పాటు మండలంలోని మురిమడుగు గ్రామానికి చెందిన సంపంగి రమేష్, నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండలంలోని మల్లాపూర్ కు చెందిన కొట్టే బానేష్ లు గత కొంతకాలంగా జగిత్యాల జిల్లాలోని జగిత్యాల, మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల, బెల్లంపల్లి, జన్నారం తదితర ప్రాంతాల్లో 12 ద్విచక్ర వాహనాలను



దొంగలించారని ఆయన చెప్పారు. ఆ వాహనాలను దొంగతనాలకు పాల్పడిన ఐదుగురు నిందితుల్లో బత్తుల రమేష్, రెంకల నరేష్, లావుడియ హరికృష్ణలను అరెస్ట్ చేసినట్లు ఆయన చెప్పారు. మిగతా ఇద్దరు దొంగలు సంపంగి రమేష్ జైల్లో ఉండగా, కొట్టే బానేష్ పరారీలో ఉన్నట్లు ఆయన తెలిపారు.ఆ నిందితుల నుంచి 12 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు, ఆ వాహనాల విలువ రూ.3 లక్షల60వేలు ఉంటుందని ఆయన వివరించారు. మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, లక్సెట్టిపేట సీఐ అల్లం నరేందర్ ఆధ్వర్యంలో జన్నారం ఎస్సై గుండేటి రాజవర్ధన్, హెడ్ కానిస్టేబుళ్లు బి.తుకారం, ఎం.డి గౌస్, కానిస్టేబుళ్లు సురేష్ నాయక్, లక్కాకుల వెంకటేష్ లు ఆ దొంగలను చాకచక్యంగా పట్టుకున్నారని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా వారందరినీ డీసీపీ అభినందిస్తూ, నగదు పారితోషికం అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల పై బిఆర్ఎస్ నాయకుల రద్ధాంతం తగదు

**- గత బిఆర్ఎస్ 10 యేండ్ల పాలనలో ఒక్క గూడైనా ఇచ్చారా..**

**- కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ఆరోపణలా..**

**- పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన సుద్ధపల్లి గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు..**

**- ఇందిరమ్మ ఇండ్లపై బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్య ఆరోపణలు లబ్ధిదారులు నమ్మొద్దు..**

**- కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాస్..**

మాడ్గుల మే 07 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని సుద్దపల్లి గ్రామాన్ని గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10యేండ్ల పాలనలో ఏనాడు గ్రామ అభివృద్ధి గురించి పట్టించుకోని ప్రభుత్వం,గత బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంలోలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో ఈ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చొరవతో డిసిసి ఉపాధ్యక్షుడు యాచార వెంకటేశ్వర గౌడ్,టిపిసిసి ప్రధాన కార్యదర్శి సూదిని రామ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బట్టు,కిషన్ రెడ్డి సహకారంతో సుద్ధపల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి అభివృద్ధి చేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక లేనిపోని అపోహలు సృష్టించి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను అయోమయానికి గురి చేయడం వారికి తగదని కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గజ్జ



సత్య గౌడ్ ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినయేడాది కాలంలోనే గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి దశలవారీగా అభివృద్ధి పనులు చేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక అభివృద్ధికి అడ్డుపడుతున్నారని వారు విమర్శించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో 450 స్క్వేర్ ఫీట్లకు తగ్గకుండా 600 స్క్వేర్ ఫీట్లకు మించకుండా లబ్ధిదారులకు నిర్మాణం చేసుకోవాలని హౌసింగ్ అధికారులు పదే పదే చెప్పినా వినిపించుకోకుండా నిబంధనలకు విరుద్ధంగా తొందరపడి ఇండ్లు నిర్మించుకొని బిల్లులు రాలేదని ప్రభుత్వాన్ని,అటు హౌసింగ్ అధికారులను అబాసుపాలు చేయడం వారికి తగదని బుధవారం గ్రామంలో నిబంధనల ప్రకారం నిర్మించుకున్నమురుపోజు లక్ష్మమ్మ,మారోజు సరితలతో ఇందిరమ్మ కమిటీ సభ్యులు దేవరకొండ శ్రీనివాస్,గజ్జ సత్య సత్య గౌడ్ లబ్ధిదారులతో కలిసి నిజం న్యూస్ తో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను నిబంధన ప్రకారం నిర్మాణం చేపడుతున్న లబ్ధిదారులను సంబంధిత అధికారులు,ప్రజా ప్రభుత్వం ఏలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా లబ్ధిదారుల అకౌంట్లలో డబ్బులు జమ చేస్తున్నట్టు వారు తెలిపారు.

# ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి మహెూత్సవం...





గండిపేట్, మే 7 (నిజం చెపుతాం): లంగర్ హౌస్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి మహెూత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. లంగర్ హౌస్ లోని ఆర్యవైశ్య సంఘం లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి మహెూత్సవంలో భాగంగా బుధవారం ఉదయం గణపతి హెూమం తో ప్రారంభం కాగా అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమం తో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. మధ్యాహ్నం అన్న ప్రసాదం కార్యక్రమం కూడా కొనసాగింది. సాయంత్రం అమ్మవారి శోభాయాత్ర అంగరంగ వైభవంగా భజంత్రీల నడుమ భక్తుల కోలాహలం తో కొనసాగింది. ఈ కార్యక్రమం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పు వెంకట మాధురి గుప్త, ప్రధాన కార్యదర్శి రెడ్డి శెట్టి కృష్ణమూర్తి గుప్తా, కోశాధికారి పార్శి లక్ష్మణ గుప్త, మాజీ అధ్యక్షులు కంచర్ల వెంకటేష్ గుప్త ఆధ్వర్యంలో జరిగింది.

కాగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నీలోఫర్ కేఫ్ అధినేత బాబురావు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి పూజ కార్యక్రమంలో పాల్గొనడంతో ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరికి అమ్మవారి ఆశీస్సులు ఉంటాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గౌరిశెట్టి బాబురావు గుప్తా, ఎస్సి కేశవ్, వెంకటేష్, భీమిశెట్టి దశరథం గుప్తా, ఎస్. వెంకటేష్, బచ్చ సంతోష్, బండారి శంకర్, కొమ్ము కార్తీక్, సీనియర్ పాత్రికేయులు సదానంద్ ప్రసాద్ తివారి, డి. సంతోష్, బిజెపి నాయకులు ఇంద్రసేనారెడ్డి, నాగేంద్ర ప్రకాష్ రెడ్డి, సంతోష్ లతోపాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. లంగర్ హౌస్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పలువురిని సన్మానించారు.

# గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీలో చేరికలు..

శేరిలింగంపల్లి, మే 07 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – బుధవారం రోజున మసీద్ బండ మారబోయిన రవి యాదవ్ కార్యాలయం లో బి ఆర్ ఎస్ పార్టీ లోకి గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో యువత జాయిన్ కావడం జరిగింది. బి ఆర్ ఎస్ యువ నాయకులు రవి యాదవ్ మాట్లాడుతూ పార్టీ లకి యువత వెన్న ముక లాంటిది మా పార్టీ లోకి చేరడం మాకు ఎంతో సంతోషం గా ఉంది అంటూ చెప్పుకొచ్చారు.అనంతరం యూత్ లీడర్ సాయి మాట్లాడుతూ కే టీ ఆర్ హైదరాబాద్ కి చేసిన సేవలు అందరు మరిచి కాంగ్రెస్ కి ఓటు వేసి గెలిపించారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచాక చేసింది ఏం ఉంది అని దుయ్య బట్టారు. రేవంత్ రెడ్డి ఎపుడు చూడు కే సి ఆర్ మీద లేదా బి ఆర్ ఎస్ గవర్నమెంట్ మీద చెడు గా చెప్పడం తప్ప రేవంత్ రెడ్డి ప్రజలకు చేసింది ఏం లేదు అని చెప్పుకొచ్చారు. ఈసారి వచ్చేది బి ఆర్ ఎస్ పార్టీ అధికారం లోకి వస్తుంది అని అన్నారు మా యువత మద్దతు ఎల్లవేళలా మారబోయిన రవి యాదవ్ ఉంటుంది అని తెలిపారు.ఈ



కార్యక్రమంలో కే. ఎన్. రాములు, గడ్డం శ్రీనివాస్, శంకర్, శ్రీకాంత్ యాదవ్, స్వామి,కార్తీక్, మనోజ్, ఆకాష్, చోటు, చరణ్, బన్నీ, ఆకాష్ కుమార్, సాయి, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మా ఆఫీసర్స్ జీవో పై ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు

**- ఫార్మా ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు శైలజ**

తలమడుగు మే 07 ( నిజం చెపుతాం ప్రతినిధి): ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ఫార్మసిస్టులను ఫార్మ ఆఫీసర్స్ నియమిస్తూ జీవో 71 విడుదల చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు తెలంగాణ ఫార్మ అసోసియేషన్ అదిలాబాద్ జిల్లా ఉపాధ్యక్షురాలు శైలజ బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఫార్మా ఆఫీసర్ కోసం ఇతర సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర నాయకులతో కలసి ఎన్నో ఉద్యమాలు చేపట్టడం జరిగిందన్నారు ఉద్యమాలను గుర్తించి ఫార్మసిస్టులను ఫార్మా ఆఫీసర్లు గా నియమిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు అదేవిధంగా మా వినతినీ మన్నించి ఫార్మా



ఆఫీసర్ గా మమల్ని గుర్తించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ కు రాష్ట్ర నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైద్య ఆరోగ్యశాఖ పథకాలను గ్రామీణ ప్రజలకు వర్తింపజేసేందుకు తాము ఎల్లవేళలా కృషి చేస్తాం అని తెలిపారు.

# భక్తి శ్రద్ధలతో వాసవీ మాత జయంతి వేడుకలు

జన్నారం , మే 07 , (నిజం న్యూస్): మండల కేంద్రంలోని శ్రీ మహాలక్ష్మీ సహిత నాగదేవత దేవాలయంలో ఆర్య వైశ్యుల ఆరాధ్య దైవం వాసవీ మాత జయంతి వేడుకలను బుధవారం రోజున భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.వేద పండితులు గుండి గణేష్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు,కుంకుమ పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు,పొనకల్ తాజా మాజీ సర్పంచ్ జక్కు భూమేష్,ప్రధాన కార్యదర్శి గోపాల కృష్ణ,వర్తక సంఘం అధ్యక్షుడు వొజ్జల వామన్,జిల్లా నాయకులు జక్కు సత్తయ్య,కొత్త శ్రీనివాస్,కొత్త వేణుగోపాల్,గౌరిశెట్టి నారాయణ,లచ్చన్న,శీల రమేష్,తదితరులు పాల్గొన్నారు.



# అల్లూరి 101వ వర్ధంతి కార్యక్రమం- భద్రాచలం బీజేపి ఘన నివాళి

భద్రాచలం మే 7 ( నిజం చెబుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: భద్రాచలం బీజేపి మండల కమిటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు, 101వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ సమీపంలో ఉన్న విగ్రహానికి పూలమాలలువేసినివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కుంజా ధర్మా, మాట్లాడుతూఅల్లూరి సీతారామరాజు, త్యాగాలు మనందరికీ మార్గదర్శకం. ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు.అలాగే ఆయన మాట్లాడుతూఅల్లూరి, మన్యం ప్రాంత ప్రజలను చైతన్యపరచి, వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా పోరాటం ప్రారంభించారు. తెల్లదొరల ముందు బాణాలు, అరిసెలు పనిచేయవని తెలుసుకొని, ఆయుధాల కోసం 1922 ఆగష్టు 22 నుండి 25 వరకు కృష్ణదేవిపట్నం, అడ్డతీగల, చింతపల్లి, రంపచోడవరం పోలీస్ స్టేషన్లపై దాడులు చేసి తుపాకులు సంపాదించారు. తుపాకులతో ఆయుధ సాధన చేసి ఉద్యమాన్ని ముందుకు నడిపారు. చివరికి బ్రిటిష్ వారు ఆయన్ని అమానుషంగా కాల్చి చంపినా, ఆయన త్యాగం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది. మహాత్మా గాంధీ,



సుభాష్ చంద్రబోస్ వంటి ప్రముఖులు కూడా ఆయన వీరత్వాన్ని అభినందించారు.అని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో బీజేపి మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ నిడదవోలు నాగబాబు, సీనియర్ నాయకులు ములిశెట్ట రాంమోహన్ రావు,చెల్లిబోయిన వెంకన్న, ముత్యాల చంద్రశేఖర్ (చెందు), చక్రవర్తి,అల్లాడి సుబ్బారావు, సురేష్, సోషల్ మీడియాసత్యనారాయణ,కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# ముగిసిన ఎల్లమ్మ నాటక ప్రదర్శన





**- గత నాలుగు రోజుల నుండి ప్రదర్శన మంగళవారం ముగింపు**
**- నాటక వీక్షణకు వందలాదిగా తరలి వచ్చిన భక్తులు**

తలమడుగు మే 07(నిజం చెపుతాం ప్రతినిధి ) : తలమడుగు మండల కేంద్రం లోని శ్రీ వెంకటేశ్వర ఆలయము వద్ద గిమ్మ కళాకారులచే ఎల్లమ్మ తల్లి నాటక ప్రదర్శన నిర్వహించారు. గత శనివారం నుండి మంగళవారం వరకు నాలుగు రోజులుగా ఈ నాటకాన్ని ప్రదర్శించారు. ఈ నాటక ప్రదర్శనను వీక్షించడానికి తలమడుగు గ్రామం తో పాటు చుట్టు పక్కల గల అన్ని గ్రామాల ప్రజలు తరలి వచ్చారు ఎల్లమ్మ తల్లి యొక్క జీవిత చరిత్ర ను కన్నులకు కట్టినట్టు తన పుట్టుక నుండి చివరి వరకు మొదలైన ఘట్టాలను కళాకారులు ప్రదర్శన చేశారు నాటకం లో అతి ముఖ్యమైన చివరి రోజు అసంతం ఉత్కంఠం భరితంగా సాగింది ఎల్లమ్మ పరుశురాము పాత్రలోనీ కళాకారులూ తమ నటన ద్వారా ఆ పాత్రలో జీవించారు మిగతా కళాకారులూ కూడా ఒకరి ఒకరు పోటీ పడి తమ నాటక నైపుణ్యం ను ప్రదర్శించిగా భక్తులు భక్తి పరవశ్యం లో మునిగారు.

# వాసవీ క్లబ్, వనితా వైభవం ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మే 7 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మ వారి జయంతి సందర్భంగా మణుగూరు వాసవీ క్లబ్, వనితా వైభవం ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. గుట్టమల్లా రంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో అమ్మవారికి పంచామృతాభి షేకం నిర్వహించి అనంతరం కుంకుమార్చన పూజలు నిర్వహించారు. భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పూజారి ఆశీర్వచనాలు పొందారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు దోసపాటి నాగేశ్వర రావు, మణుగూరు వాసవీ క్లబ్ ప్రతినిధులు శ్యామ్, బొగ్గవరపు అంజలి, ఐపిసి బందారు నర్సింహారావు, జిల్లా పీ ఆర్ ఓ కడవెండి విశ్వనాథ గుప్తా, జిల్లా జాయింట్ సెక్రటరీ శేషుబాబు, దోసపాటి స్వర్ణ, ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు



చిత్తలూరి రమేష్ బాబు, జిల్లా ఆర్య వైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు ఉమ, నాగరత్న మణి, వడియాల ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన కల్పిస్తున్న తెలంగాణ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన టీం

తల్లాడ మే 6 (నిజం చెప్తాం) ఈరోజు ఖమ్మం జిల్లా తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలన చేసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ చిన్న ఏసు అదే విధంగా ఫీల్డ్ ఆఫీసర్ తో మాట్లాడుతూ కూలీల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలి వారికి ఎండాకాలం చేత గవర్నమెంట్ వారు రూపకల్పన చేసిన ప్రతి ఒక్కటి కూలీలకు అందే విధంగా ఫీల్డ్ అసిస్టెంట్ కృషి చేయాలి అదేవిధంగా కొంతమంది గడ్డపార పారలు లేవని చెప్పున్నారు మరియు డబ్బులు కూడా సరైన టయానికి పడేవిధంగా అధికారులు దృష్టికి తీసుకెళ్లాలి అదేవిధంగా అధికారులు ఎండాకాలం చేత వారిని ఉదయాన్నే తీసుకొచ్చి ఎండలు రాకము ఒదు వారి దగ్గరుండి పని చేపించి తొందరగా తీసుకుపోయే విధంగా పనిచేయాలి. అదేవిధంగా పనులు ఊరికి నాలుగు ఐదు



కిలోమీటర్ల దూరంలో ఉండటం చేత వారికి వెహికల్స్ కూడా ఏర్పాటు చేసే విధంగా అధికారులు దృష్టికి తీసుకెళ్లాలని కోరుతున్నాను తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్

# వరల్డ్ జ్యూరిస్ట్ అసోసియేషన్ అవార్డు గ్రహీత

**- తొలి భారత బాలల హక్కుల ఉద్యమకర్త భువన్ రిభు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మే 7 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అనే దేశవ్యాప్త నెట్వర్క్ స్థాపించి బాలల హక్కుల కోసం నిరంతరం పనిచేస్తున్న భువన్ రిభు ని వరల్డ్ టూరిస్ట్ అసోసియేషన్ గుర్తించి మెడల్ ఆఫ్ హానర్ అవార్డుతో సత్కరించిందని జస్ట్ రైట్స్ చిల్డ్రన్ నెట్వర్క్ లో భాగస్వామి అయిన యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాద్ రావు ఒక ప్రకటనలో తెలియజేశారు వరల్డ్ టూరిస్ట్ అసోసియేషన్ ద్వారా సత్కరించబడిన తొలి భారతీయ న్యాయవాది బాలల హక్కుల ఉద్యమకర్త భువన్ రివ్వూ అని ఆయన సంతోషం వ్యక్తం చేశారు ఈ విధంగా భద్రాద్రి కొత్తగూడెంజిల్లా పిల్లల రక్షణలో ఆయన దగ్గర సంబంధం కలిగి ఉన్నట్లు భావిస్తున్నట్లు తెలిపారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ భాగస్వామిగా ఉన్న యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ ద్వారా గత మూడు సంవత్సరాలుగా బాల్యవివాహాలు బాలల అక్రమ రవాణాను నిరోధించడానికి కృషి చేస్తుందని తెలిపారు ఈ అవార్డు రావడం భారతదేశంలో బాలల హక్కుల పరిరక్షణలో మరొక మైలురాయి అని 2030 నాటికి బాలివివాహాలు లేని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను సాధించడానికి తమకు ఉత్సాహాన్ని ఇస్తుందని తెలిపారు వరల్డ్ జ్యూరిస్ట్ అసోసియేషన్ ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన న్యాయ నిపుణుల సంఘం అని 1963లో స్థాపించబడినప్పటి నుంచి వివిధ ప్రముఖులు అయిన సర్ విన్స్టన్ చర్చిల్ నెల్సన్ మండేలా రూత్ బాదర్ గిన్స్బర్గ్ స్పెయిన్ రాజు ఫెలిఫే వి ఐ రేణి కాసిం మరియు కెర్రీ కెనడి వంటి దిగ్గజ వ్యక్తులు చేసిన కృషికి ఈ అవార్డు పొందారని వారి సరసన ఒక భారతీయుడు భువన్ రిభు చేరడం గర్వకారణం అని కొనియాడారు ఇది భువన్



రివ్వూ కి వ్యక్తిగత గౌరవం మాత్రమే కాదు భారతదేశంలో ప్రతి బిడ్డను రక్షించడానికి క్షేత్రస్థాయిలో పని చేస్తున్న మనందరికీ అపారమైన గర్వకారణం అని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా పరిపాలన మద్దతుతో 2030 నాటికి బాల్యవివాహాల రహిత భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను రూపొందించడానికి మనమందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు అవార్డు ప్రధానం చేసే సందర్భంలో వరల్డ్ జ్యూరిస్ట్ అసోసియేషన్ అధ్యక్షురాలు జేవియర్ క్రమడేస్ మాట్లాడుతూ న్యాయం ప్రజాస్వామ్యమైన బలమైన స్తంభమని భువన్ రిబుల్ దృఢంగా విశ్వసిస్తాడు మరియు తన దేశంలోని అలాగే ప్రపంచంలోనే పిల్లల కొరకు మరియు మహిళల కొరకు నిరంతరం తన జీవితాన్ని అంకితం చేశాడు తన ప్రయత్నాల ద్వారా లక్షలాదిమంది పిల్లలు మరియు మహిళల యొక్క హక్కులు రక్షించబడ్డాయి భవిష్యత్ తరాలకు రక్షించే చట్టపరమైన ఏర్పాట్లు చేయడం ద్వారా ఆయినా అవిశ్రాంత కృషికి గుర్తింపుగా ఈ అవార్డుకి అర్హుడు అన్నారు ఈ కార్యక్రమంలో యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరిప్రసాదరావు కోఆర్డినేటర్ వి రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# మహిళల రక్షణ కొరకు ప్రత్యేక చొరవ చూపాలి

**- పూజల లక్ష్మి.....**
**- పట్టణ సీఐని అభినందించిన దిశ ప్రొడక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులు**

భద్రాచలం మే 7 ( నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: మహిళల రక్షణ కోసం ప్రత్యేక చొరవ చూపాలని యువతులను వేధిస్తున్న వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మి కోరారు. బుధవారం భద్రాచలం పట్టణ నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన నాగరాజుని ఆ సంఘం ఆధ్వర్యంలో కలిసి శాలువా కప్పి అభినందించి అభినందించి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పూజల లక్ష్మీ మాట్లాడుతూ దక్షిణ భారతంలోనే దివ్య క్షేత్రంగా ఉన్న భద్రాచలంలో ఇటీవల కాలంలో అసాంఘిక కార్యక్రమాలు సైతం పెరుగుతున్నాయని అన్నారు. నాలుగు రాష్ట్రాలకు సరిహద్దు ప్రాంతంగా ఉండటం వల్ల చత్తీస్గడ్ ఒరిస్సా రాష్ట్రాల నుండి గంజాయి అక్రమంగా భద్రాచలం నుండి తరలి వెళ్తుందని అటువంటి గంజాయి మత్తు పదార్థాలకు యువత బానిసలు అవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. యువత మత్తు పానీయాలకు బానిసలు కాకుండా అవగాహన సదస్సు నిర్వహించాలని నిఘా పెంచాలని కోరారు. అదేవిధంగా యువతులకు చట్టాలపై అవగాహన కల్పిస్తూ సెమినార్లు



నిర్వహించాలని సూచించారు. పట్టణ వ్యాప్తంగా శివారు కాలనీలలో నైట్ నిఘాను పెంచి ప్రజలకు ధైర్యాన్ని కల్పించాలని ఈ సందర్భంగా సిఐ నాగరాజు ని పూజల లక్ష్మి కోరారు. దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు బివి రాజు ఉ పాధ్యక్షురాలు కళ్యాణి ల ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా అనేక రూపాలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఒంటరి మహిళలకు కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తున్నామని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రవంతి జిల్లా కమిటీ సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా హాస్పిటల్ ను సందర్శించిన సిఎంఓ ఆర్. కిరణ్ రాజ్ కుమార్

**- మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మే 7 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సింగరేణి కాలరీస్ చీఫ్ మెడికల్ అధికారి ఆర్. కిరణ్ రాజ్ కుమార్ తమ అధికార పర్యటనలో భాగంగా చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా పదోన్నతి పొంది మొదటి సారి మణుగూరు ఏరియా కు విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ డివై.సిఎంఓ మేరీ కుమారి తో కలిసి బుధవారం నాడు పివి కాలనీలోని సింగరేణి ఏరియా హాస్పిటల్ ను సందర్శించడం జరిగింది. రూ.16.75 లక్షల వ్యయంతో డివై.సిఎంఓ రూమ్, డ్యూటీ డాక్టర్ మరియు ఆఫీస్ రూమ్ ను ఎక్స్ టెన్షన్ చేయబడిన రూమ్స్ ను ప్రారంభించడం జరిగింది. అనంతరం సింగరేణి కాలరీస్ చీఫ్ మెడికల్ అధికారి ఆర్. కిరణ్ రాజ్ కుమార్ ఈ సందర్భంగా ఏరియా హాస్పిటల్ లోని అన్నీ వార్డులను పరిశీలించడం జరిగినది. చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యల గురించి తెలుసుకున్నారు. వారికి అవసరమైన చికిత్స అందించాలని డాక్టర్లకు సూచనలు చేశారు. అలాగే హాస్పిటల్ లో అన్నీ విభాగాలను పరిశీలించడం జరిగింది. ఈ



కార్యక్రమంలో... ఎస్ఓ టు జిఎం డి శ్యామ్ సుందర్ ఏజిఎం (సివిల్) డి వెంకటేశ్వర్లు ఏరియా ఇంజనీర్ ఆర్. శ్రీనివాస్ డిజిఎం (పర్సనల్) ఎస్ రమేష్ డివై. సిఎంఓ మేరీ కుమారి డాక్టర్ శేషగిరి రావు గుర్తింపు సంఘం నాయకులు రాంనర్సయ్య మేకల ఈశ్వర్ ప్రాతినిధ్య సంఘం నాయకులు వి కృష్ణం రాజు ఏరియా సెక్యూరిటీ అధికారి కే శ్రీనివాస్ డిజిఎం (ఈ%ఎ%ఎం) ఎస్. మధుసూదన్ ఎస్ఈ విజయ్ పాల్ ఇతర వైద్య సిబ్బంది, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో పాల్గొన్నటువంటి మండల స్పెషల్ ఆఫీసర్ శివకుమార్

తల్లాడ మే 7 (నిజం చెప్తాం) ఈరోజు తల్లాడ మండలం పినపాక గ్రామంలో మా ఇంటి మణిదీపం కార్యక్రమము జరిగినది ఆడపిల్లలు ఇంటికి దీపం లాంటివారు ఆడపిల్లల పుట్టటం ఎంతో అదృష్టం ఆడపిల్లలు సమాజానికి గౌరవప్రదం అని తెలియజేయడం జరిగినది అదేవిధంగా స్త్రీలు కూడా సమాన వాహక్కు సమాన వేతనం ప్రభుత్వ ఉద్యోగాలు ప్రజా ప్రతినిధులు సమాజం పట్ల పనిచేసేవారుగా క్రీడారంగంలో ప్రతి ఒక్క విషయాలలో ముందుగా స్త్రీలే ఉంటున్న ఈ రోజుల్లో ప్రభుత్వం వారు గుర్తించి మా ఇంటి మని దీపం అనే కార్యక్రమం పెట్టటం చాలా ఉత్తేజపరిచే కార్యక్రమం అందుచేత స్త్రీల పట్ల మనమందరము గౌరవించే విధంగా పనిచేయాలి ఈ యొక్క కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శివకుమార్ ఐసిడిఎస్సు సూపర్వైజర్ రోజా సత్యవతి రత్నకుమారి డాక్టర్ విజయ అనుపూర్ణ సునీత హాస్య తదితరులు పాల్గొని ఈ యొక్క కార్యక్రమం విజయవంతం చేయడం జరిగినది

# యాదవులు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా అభివృద్ధి చెందాలి

**- తెలంగాణ యాదవ విద్యావంతుల వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు- చలకాని వెంకట్ యాదవ్**




భద్రాచలం మే 7 ( నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: భద్రాచలం పట్టణంలోని రామాలయం రోడ్డులో శ్రీకృష్ణ మందిరంలో జరిగిన యాదవ సంఘం రాజకీయ అవగాహన తరగతుల్లో తెలంగాణ యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ యాదవులు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందాలని, అన్ని రంగాలలో యాదవులు ముందు ఉండాలన్నారు, నిరుపేద యాదవ విద్యార్థుల చదువు కోసం కూడా సంఘం ఆధ్వర్యంలో ఆర్థికంగా సహాయం చేయాలన్నారు , ఓట్లు మావి సీట్లు మీవానే నినాదంతో మన జనాభా ప్రకారం మనకు వాటా వచ్చేలా డిమాండ్ చేయాలన్నారు, విద్యావంతల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగ సీతారాములు యాదవ్ మాట్లాడుతూ యాదవ్ జాతి మొత్తం కూడా ఐక్యంగా ఉండాలని సమాజంలో మంచి గుర్తింపు పొందాలని, యాదవుల కోసం తాను కూడా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు ఈ కార్యక్రమంలో భద్రాచలం పట్టణ అధ్యక్షులు జెట్టి రామకృష్ణ యాదవ్, గోసుల శ్రీనివాస్ యాదవ్, నక్క సాయిరాం యాదవ్, కుమ్మరి కుంట సాంబశివరావు యాదవ్ శ్రీరామ్ యాదవ్, మేకల మల్లీ బాబు యాదవ్, భద్రాచలం పట్టణం మరియు చుట్టుపక్కల గ్రామాల నుండి యాదవ మిత్రులు హాజరయ్యారు.

# పేదలకు అండ ఎర్రజెండా....

**- ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ పద్మనాభుల వెంకటేశ్వరరావు**



తిరుమలాయపాలెం మే 7 నిజం చెప్పుతం న్యూస్,,ప్రపంచ కార్మిక దినోత్సవ మేడే వారోత్సవాలు సందర్భంగా ప్రపంచంలో పేదలకు ఎల్లప్పుడూ అండగా ఉండేదే ఎర్రజెండా ని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ పద్మనాభుల వెంకటేశ్వరరావు తెలిపారు పిండిప్రోలు గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో మేడే వారోత్సవాలు నిర్వహించడం జరిగినది సిపిఎం గ్రామ కార్యాలయం పద్మనాభల పుల్లయ్య భవనం పైన సిపిఎం సీనియర్ నాయకులు దొండేటి ఆనందరావు జెండా ఆవిష్కరించడం జరిగినది అనంతరం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల స్తూపం దగ్గర పప్పులో ఉపేందర్ అధ్యక్షతన సభ నిర్వహించడం జరిగినది ముఖ్యఅతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ పద్మనాభుల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మేడే ఎలా వచ్చినది కార్మికుల పని దినాల గురించి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించడం జరిగినది ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు పద్మనాభుల సుధాకరరావు మండల నాయకులు పప్పుల ప్రసాద్ గ్రామ కార్యదర్శి దొడ్డ లింగస్వామి గ్రామ మాజీ సర్పంచ్ అంగడి వీరస్వామి సొసైటీ డైరెక్టర్ చల్ల వెంకటేశ్వర్లు కెవిపిఎస్ మండల నాయకులు నాగటి సురేష్ డివైఎఫ్ఐ మండల నాయకులు పిట్టల పాపారావు నాయకులు దొండేటి నిర్మల్రావు పప్పుల చిన్న ఉపేందర్ చామకూరి వీరన్న శవగాను ఉపేందర్ రామనబోయిన వెంకటేశ్వర్లు కామల్ల వీరభద్రం కిన్నెర వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 101 వర్ధంతి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు





**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**
**- ఎమ్మెల్యే పాయంకి ఘన స్వాగతం పలికిన క్షత్రియ సేవ సమితి సభ్యులు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 7 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు అంబేద్కర్ సెంటర్ పెట్రోల్ బంక్ ఎదురుగా క్షత్రియ సేవ సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి సందర్భంగా సీతారామరాజు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అనంతరం కాశ్మీర్ పహాల్గం లో ఉగ్రవాది దాడిలో మృతి చెందిన భారతీయుల కొరకు రెండు నిమిషాలు మౌనం పాటించారు వారు మాట్లాడు అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన అల్లూరి శౌర్య ప్రతాపాలను కొనియాడారు. స్వాతంత్ర్య భారత సంగ్రామంలో శివాజీ తరువాత అంతటి పోరాట పటిమ కనపరచిన మహావీరుడు అల్లూరి సీతారామ రాజు అని దేశ స్వతంత్రం కొరకు తన ప్రాణాలను అర్పించిన గొప్ప నాయకుడని అల్లూరి చరిత రానున్న తరాలు ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోల్లోజు అయోధ్య మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిరినకి నవీన్ సిపిఐ సిపిఎం టిడిపి, నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, క్షత్రియ సేవా సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# ఆపరేషన్ సింధూర్ విజయం చాలా సంతోషకరం

**- తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు లంజపల్లి శ్రీనివాస్**



తిరుమలాయపాలెం మే 7 నిజం చెపుతాం న్యూస్,నిన్న రాత్రి ఒంటిగంట సమయంలో భారత్ యొక్క ఆర్మీ పాకిస్తాన్లోని ఉగ్రవాద శిబిరాలపై నివాసాలపై 9 చోట్ల దాడి చేసి సక్సెస్ఫుల్గా వాటిని నిర్మూలించడం పట్ల భారతజాతి మొత్తం ఈరోజు భారత ఆర్మీకి అభినందనలు తెలుపుతూ సంతోషాన్ని వ్యక్తం చేస్తుందని తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు లంజపల్లి శ్రీనివాస్ అన్నారు . ముఖ్యంగా పాకిస్తాన్ ఆ దేశంలోని ప్రజల గురించి వారి యొక్క అభివృద్ధి గురించి ఆలోచించకుండా భారతదేశం మీద ఉన్న అక్కస్సుతో పాకిస్తాన్లో ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తూ వారికి అండదండలుగా నిలుస్తూ ప్రపంచంలో జరిగే అన్ని ఉగ్రదాడులకు పరోక్షంగా సహకరిస్తుందని ఇప్పటికైనా ఇది మానుకోకపోతే ప్రపంచ పటంలో పాకిస్థాన్ ఉనికి ఉండకుండా పోతుందని కాబట్టి ఇకనుంచి అయినా బుద్ధి తెచ్చుకొని తన ప్రజలకు మేలు చేసే విధంగా ఎలా అభివృద్ధి చెందాలో ఆలోచించాలని హితవు చెప్పారు భారతదేశం శాంతి కాముక దేశం కానీ మన ప్రజలపై ఎవరైనా అన్యాయంగా దాడి చేస్తే మాత్రం చూస్తూ ఊరుకునే పరిస్థితి ఈ రోజుల్లో లేదని ఈ సింధూర్ దాడితో ప్రపంచానికి అర్థమయ్యేటట్లు చేసిందని అన్నారు కాబట్టి మన భారతదేశంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు వారి యొక్క రాజకీయ అజెండాలను పక్కనపెట్టి ఏకతాటిపై భారత దేశ ప్రభుత్వానికి అండగా ఉండి ఇంకా ఏ దేశము భారతదేశం వైపు కన్నెత్తి చూడకుండా ఉండేలా చేయడానికి అందరూ సహకరించాలని అన్నారు అలాగే ప్రజలందరూ కూడా ఇలాంటి ప్రత్యేక పరిస్థితులు ఉన్న సమయంలో ప్రభుత్వం చెప్పే సూచనలను పాటించి ప్రతి ఒక్కరూ మన ఇండియన్ ఆర్మీకి భారత ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.

# ఆపరేషన్ సిందూర్....

**- ఉగ్రవాదుల క్యాంపు లపై దాడి చేసి 100 మంది ఉగ్రవాదులను హతమార్చడం భారత్ గర్వించదగ్గ విషయం**
**- టి.ఆర్.ఎస్.(డి) వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ**



భద్రాచలం మే 7 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: పహల్గాం ఉగ్ర దాడికి ప్రతీకారంగా భారత వైమానిక దళాలు విజయవంతంగా చేపట్టి ముగించిన ఆపరేషన్ సిందూర్ లో పాల్గొన్న మన దేశ రక్షణ దళాలను టీఆర్ఎస్ (డి) హృదయ పూర్వకంగా అభినందిస్తున్నది. ఉగ్రవాదుల స్థావరాలు సహా పాకిస్తాన్ లో ఆశ్రయం పొందుతున్న ఉగ్ర నాయకులను సైతం అంతమొందించటం ద్వారానే ఈ ఉగ్రవాదం అంతమవుతుంది. ఈ సందర్భంగా దేశం మొత్తం మీ వెంట ఉంది. ఉగ్రవాదాన్ని అరికట్టేందుకు మీరు ఎటువంటి చర్యలు తీసుకున్నా ఆమోదయోగ్యమే. ఉగ్రదాడిలో అసువులు బాసిన మన అమాయక పౌరుల ఆత్మలకు శాంతి కలగాలని టీఆర్ఎస్ (డి) మరోసారి ప్రార్థిస్తున్నది.

# పాలేరు నియోజకవర్గం ప్రజలకు అండగా ఉంటా

**- మే ఒకటో తారీకు నుండి చనిపోయిన కుటుంబాలకు పదివేల రూపాయలు అందజేయన్న మంత్రి**
**-గ్రామాల అభివృద్ధి నా లక్ష్యం**
**- తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణం శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



పాలేరు మే 7 నిజం చెప్పుతం న్యూస్,,పాలేరు నియోజకవర్గ ప్రజలకు తెలియజేయునది ఏమనగా మన ప్రియతమ నాయకులు పాలేరు నియోజకవర్గం శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మే ఒకటో తారీకు నుండి చనిపోయిన కుటుంబాలకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తున్నారు అదేవిధంగా శుభకార్యములకు కానుకగా వస్త్రములు అందజేయడం జరుగుతున్నది. మంత్రి తీసుకున్నఈ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేసిన నేలకొండపల్లి మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాజీ మార్కెట్ చైర్మన్ శాఖమూరి రమేష్ కొడాలి గోవిందరావు, మన మంత్రివర్యులు పాలేరు నియోజకవర్గం అభివృద్ధి కొరకు, ఆయన నిర్ణయం తీసుకున్నారని

# దేశ స్వతంత్రం కోసం ,ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు

**- టిపిజిఎస్ జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య**



భద్రాచలం మే 7 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి సందర్భంగా భద్రాచలం పట్నంలో అంబేద్కర్ సెంటర్లో ఉన్న మన్యం వీరులు అల్లూరి సీతారామరాజు,గాం గంటం దొర, గాం మల్లు దొర విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు దేశ స్వతంత్రం కోసం తెల్లదొరల ను తరిమి కొట్టిన మహా గొప్ప విప్లవకారుడు అని ఆయన స్ఫూర్తితో భవిష్యత్తు ఆదివాసి హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు, అదేవిధంగా అల్లూరి సీతారామరాజు తో పాటు గంటందొర, మల్లు దొర కూడా అల్లూరి సీతారామరాజు తోపాటు స్వతంత్ర ఉద్యమంలో అదేవిధంగా గిరిజన హక్కుల కోసం పోరాటం చేసిన విప్లవ వీరులని ఈ సందర్భంగా గుర్తు చేశారు రానున్న కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన హక్కులు చట్టాలను కాలరాస్తున్నటువంటి ఈ తరుణంలో ఆదివాసీలందరూ ఐకపోరాటం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం టౌన్ కార్యదర్శి కుంజా శ్రీను, నాయకులు చంద్ర భూపేందర్, కొర్స రవి, నవీన్ గణేష్, ప్రవీణ్ సుబ్బు జోగారావు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# పివి కాలనీలో అంతర్గత రోడ్ల మరమ్మత్తు పనులను తనిఖీ...





**- ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మే 7 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఏరియా ఉద్యోగుల సంక్షేమం మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం అంతర్గత రోడ్ల నిర్మాణ పనులను చేపట్టింది. మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ఏజిఎం (సివిల్) డి. వెంకటేశ్వర్లు ఎస్ఓ టు జిఎం డి శ్యామ్ సుందర్ మరియు డిజిఎం(పర్సనల్) ఎస్ రమేశ్ తో కలిసి, పివి కాలనీలో రూ. 2.33 కోట్ల వ్యయంతో జరుగుతున్న అంతర్గత రోడ్ల మరమ్మత్తు పనులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ మాట్లాడుతూ... "పివి కాలనీ మణుగూరు ఏరియాలో నివసించే సింగరేణి ఉద్యోగుల సౌకర్యం మరియు రవాణా సౌలభ్యం కోసం ఈ అంతర్గత రోడ్ల మరమ్మత్తు పనులు చేపట్టబడ్డాయి. రూ.2.33 కోట్ల వ్యయంతో ఈ పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఉద్యోగుల రోజువారీ జీవితంలో మరింత సౌలభ్యాన్ని మెరుగుపరుస్తుంది,అని తెలియజేశారు. అలాగే సంబంధిత అధికారులకు మరియు కాంట్రాక్టర్లకు నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ లేకుండా పనులను పూర్తి చేయాలని స్పష్టమైన సూచనలు ఇచ్చారు. రోడ్ల మరమ్మత్తు పనులు ప్రమాణాలకు అనుగుణంగా, సమయానుగుణంగా మరియు బలమైన నిర్మాణంతో పూర్తయ్యేలా చూడాలని ఆయన ఆదేశించారు. అనంతరం ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ పివి కాలనీలోని సింగరేణి హై స్కూల్ ను సందర్శించారు. పాఠశాల ఆవరణలో చెట్లు నెలకొరగగా వాటిని తీపించాలని సంబందిత అధికారులకు ఆదేశించారు. స్కూల్ అకాడెమిక్ ప్రారంభం అయే లోపు ఎలక్ట్రికల్ వర్క్స్, సివిల్ వర్క్స్ తదితర వర్క్స్ ను త్వరితగతంగా పూర్తి చేయాలని, అలాగే పాఠశాల ప్రారంభం అయ్యే లోపూ విద్యార్థులకు అన్నీ విధాలుగా ఆహ్లాదకరమైన వాతావరమును అందించాలని ఈ సందరభనగా సంబందిత అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో.. ఎస్ఓ టు జిఎం డి శ్యామ్ సుందర్ ఏజిఎం (సివిల్) డి వెంకటేశ్వర్లు ఏరియా ఇంజినీర్ ఆర్. శ్రీనివాస్ డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్ గుర్తింపు సంఘం నాయకులు మేకల ఈశ్వర్ ప్రాతినిధ్య సంఘం నాయకులు వి, కృష్ణం రాజు ఏరియా సెక్యూరిటీ అధికారి కే శ్రీనివాస్ డివై. ఎస్ఈ డివిఎస్ఎన్ ప్రవీణ్ , ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ ఏరియా ఆసుపత్రి ఔట్ సోర్సింగ్ ,కాంట్రాక్టు ఉద్యోగుల వేతనాలు వెంటనే విడుదల చేయాలి

**- 3 నెలల నుండి జీతాలు లేక ఇబ్బంది పడుతున్న సిబ్బంది**
**-పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి**

వేములవాడ, మే 7, (నిజం చెపుతాం) తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర పిలుపుమేరకు అద్వర్యం లో బుధవారము వేములవాడ ఏరియా ఆసుపత్రి ఆవరణలోలో ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల వేతనాలు ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ 2025 మూడు నెలలుగా వేతనల విడుదల చేయాలని వేములవాడ ఏరియా ఆసుపత్రి ముందు నిరసన వ్యక్తం చేశారు. గత మూడు నెలల నుంచి వేతనాలు లేక ఇబ్బంది పడుతున్న అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల వేతనాలు వెంటనే విడుదల చేయాలని కోరుతున్నారు . వేములవాడ ఏరియా ఆసుపత్రి ఔట్ సోర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్ విజయవంతం పట్ల హర్షం

**- సాయుధ దళాల చర్యలు భారత్ కు గర్వం**
**- పొలాస నరేందర్ అధ్యక్షులు,ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం**



వేములవాడ,మే 7, (నిజం చెపుతాం)కాశ్మీర్ ఆర్థికాభివృద్ధిని అడ్డుకునేందుకు ఎప్రిల్ 22 న పహాల్గామ్ లో బారత పర్యటకులపై ఉగ్రవాదుల దాడిలో సుమారు 26 మందిని అతి క్రూరంగా కాల్చి చంపడం,కాల్చి చంపిన ఉగ్రవాదులకు పాకిస్థాన్ అండగా ఉండడంతో పాటు,ఈ ఉగ్రదాడి వెనుక లాష్కరే తోయిబా కుట్ర ఉండడంతో , భారత్ ప్రతీకార చర్యగా పాకిస్తాన్లో భారతదేశం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ సాయుధ ధళాల చర్యలలో బాగంగా 90 మంది ఉగ్రవాదులను హతమార్చి, వారి తొమ్మిది స్థావరాలను భూస్థాపితం చేసిన విషయంలో ,ఆపరేషన్ సిందూర్ విజయవంతం అవడంతో బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ హర్షం వ్యక్తం చేశారం..తీవ్రవాద శిబిరాలను సంపూర్ణంగా తుడిచిపెట్టే ప్రక్రియలో భారత ఆర్మీకి మరింత ద్వారాన్ని,బలాన్ని చేకూర్చుటకు ప్రతి ఒక్క భారతీయుడు అండగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ,పహెల్గాం బాధితులకు న్యాయం జరిగిందని, మల్లీ ఇలాంటి సంఘటనలకు పాల్పడకుండా తగిన గుణపాఠం పాకిస్థానుకు జరిగిందని,ఉగ్రవాదం,ఉన్మాదం ఏ రూపంలో వున్నా, ఏ దేశంలో వున్నా ప్రపంచ మానవాళికి నష్టం కలిగించేదే అని నరేందర్ అన్నారు.

# జయహెూ ఆపరేషన్ సింధూర్...జయహెూ భారత్ మాత...

**- కోయల్ కార్ మస్తాన్ , 21 వ వార్డు ఇన్చార్జి మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు**
**- కాశ్మీర్ లోని పెహల్గాం బాధితులకు న్యాయం జరిగింది**
**- ఉగ్రవాదం,ఉన్మాదం ఏ దేశంలో ఉన్న మానవాళికి నష్టం**
**- పాకిస్తాన్ కు తగిన గుణపాఠం జరిగింది**



వేములవాడ మే 7 (నిజం చెపుతాం) వేములవాడ నియోజకవర్గం 21 వ వార్డు ఇన్చార్జి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోయల్ కార్ మస్తాన్ కాశ్మీర్లోని పెహల్గామాలో జరిగిన ఉగ్రవాది దాడుల్లో చనిపోయిన భారతీయులకు మన భారతదేశ ప్రభుత్వం తీసుకున్న ఆపరేషన్ సింధూర్ పాకిస్తానీలకు మన వీర జవాన్లు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు.జయహెూ భారత్ జయహెూ జయహెూ భారత్ మన భారత ప్రధానమంత్రి మన భారత దేశ ప్రజల గురించి వారు తీసుకున్న నిర్ణయం గురించి భారతదేశ ప్రజానీకం వారిని అభినందించారు.రక్షణ దళ కమాండర్ కు వారి మాట తప్పకుండా కమాండర్లు ఏమాత్రం వెనకడుగు వేయకుండా పాకిస్తాన్ దుష్ట బుద్ధికి జవాబు ఇచ్చిన మన వీర కమాండర్లు జవాన్లకు భారతదేశము జయజయలు పలికారు.వారి కుటుంబాలను వదిలి భారత దేశ ప్రజల కోసం లెక్కచేయకుండా విజయం సాధించిన వీరులకు శతకోటి ధన్యవాదాలు తెలిపారు.సింధూర వర్ధిల్లాలి జై భారత్ మాత అని వీర జవాన్లకు కమాండర్లకు ధన్యవాదాలు తెలిపారు.

# ఠాగూర్ కృషి చిరస్మరణీయమైనది...

**- ఘనంగా రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి**



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మే 7(నిజం న్యూస్)నర్సంపేటలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలోని వేసవి ఉచిత శిక్షణా శిబిరంలో భాగంగా లీడ్ లైబ్రరీ ఆధ్వర్యంలో ఠాగూర్ జయంతి ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నర్సంపేట ఎంఈఓ కొర్ర సారయ్య గారు మాట్లాడుతూ రవీంద్రనాథ్ ఠాగూర్ భారతదేశ ప్రసిద్ధ కవి, రచయిత, సంగీతకారుడు, చిత్రకారుడు అని అన్నారు. ఠాగూర్ రచించిన "గీతాంజలి"కి 1913లో నోబెల్ బహుమతి లభించిందని, భారత సాంస్కృతిక పునరుజ్జీవనానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమైందని అన్నారు.లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఆంగ్ల అధ్యాపకులు కాసుల రవికుమార్ మాట్లాడుతూ ఠాగూర్ శాంతినికేతన్ అనే విశ్వవిద్యాలయాన్ని స్థాపించి విద్యకు కొత్త దిశను చూపారని అన్నారు. ఆయన రచనల్లో భారతీయ సంప్రదాయాలు, మానవతావాదం, ప్రకృతి ప్రేమ ప్రస్ఫుటంగా కనిపిస్తాయని, కేవలం కవిత్వమే కాదు, నాటకాలు, కథలు, పాటల ద్వారా కూడా ఆయన తన సృజనాత్మకతను చాటారని అన్నారు. ఈ కార్యక్రమంలో వేసవి ఉచిత శిక్షణా శిబిరంలో బోధిస్తున్న ఉపాధ్యాయులు సుధాకర్, గోపాల్, రచ్చ శ్రీనివాస్, కృష్ణయ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# గురువు ను ఘనంగా సన్మానించిన పూర్వ విద్యార్థులు



.నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి మే 7(నిజం న్యూస్ )గురువు గారు అయినా మూస మహమ్మద్ సార్ ను ఘనంగా సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. వివిధ విద్యాసంస్థలో అధ్యాపకుడిగా పనిచేస్తూ ఎలాంటి లాభాపేక్ష లేకుండా నిస్వార్థంగా తన వంతుగా సమాజం,విద్యార్థుల కోసం నిరంతరం తపన పడుతూ యువతకు ఉపయోగపడే విధంగా లాభాపేక్ష లేకుండా బోధిస్తు అందరికీ స్ఫూర్తి దాతగా నిలిచారు. వారు బోదించిన బోధనలు నేటి యువత, విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి.అందుచేత మూసా మహ్మద్ సార్ ఎక్కడ కనపడిన విద్యార్థులు శాలువతో ఘనంగా సన్మానం చేస్తూ ఉంటారు. ఇప్పటికి వంద కు పైగా సన్మానాలు అందుకున్నారు. విద్యార్థులు ఈ విధంగా తన గురువును సన్మానించి తమ విద్య, జీవితంపై వారు చేసిన కృషికి ఈ విధంగా కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# మురమండ టీడీపీ అధ్యక్షుడిగా రామ్మోహన్ రావు



తూర్పుగోదావరి జిల్లా (కడియం)మే 7...నిజం చెపుతాం న్యూస్..కడియం మండలంలో మురమండ గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగా గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకుడు రైతు దేవళ్ళ రామ్మోహన్ రావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కడియం మండల పరిషత్ అధ్యక్షుడు వెలుగుబంటి సత్యప్రసాద్ తెలిపారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆదేశాల మేరకు మిగిలిన కమిటీ సభ్యులను ఎంపిక చేసి పూర్తి స్థాయిలో కమిటీ ఏర్పాటు చేస్తామని ఎంపీపి సత్యప్రసాద్ అన్నారు. పార్టీ పరిశీలకులు మార్ని వాసుదేవ్, మత్సేటి శివప్రసాద్ సమక్షంలో రామ్మోహన్ రావు ను ఎన్నుకున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి ప్రత్తిపాటి రామారావు చౌదరి, కడియం గ్రామ ఉప సర్పంచ్ వెలుగుబంటి రఘురామ్ (నాని), తెలుగుదేశం నాయకులు వట్టికూటి జానకి రామయ్య(దత్తుడు), మురమండ సాగునీటి సంఘం అధ్యక్షుడు గన్ని రామారావు (పెదబాబి), నందమూరి సూరిబాబు, గారపాటి సురేంద్ర, షేక్ మీరాబాయి, పిల్లా వెంకట్రావు, నర్సిపూడి చంద్రరావు, బాబి, కర్రా వీరభద్రరావు, నాగేశ్వరరావు, బత్తుల కామేశ్వరరావు, గణేష్, పల్లి వెంకట్రావు, సురేష్, తూలూరి వెంకట్రావు, బూరా సత్యనారాయణ, దిగుమర్తి సుబ్బారావు, ఉప సర్పంచ్ యర్రంశెట్టి వీరబాబు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూపాలపల్లి జిల్లా ఫర్టిలైజర్ వెల్ఫేర్ అసోసియేషన్ లో నూతన కమిటీ ఎన్నిక



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) మే 7: జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఫెర్టిలైజర్ పెసిసైడ్ సీడ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్ష కమిటీ కార్యదర్శులను బుదవారం అసోసియేషన్ పెద్దల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా కటకం అశోక్, మాహదేవ్పూర్ వ్యవస్థాపక అధ్యక్షుడు యాంసాని వెంకటేశ్వర్లు, భూపాలపల్లి గౌరవాధ్యక్షులు తొగరీ.శ్రీనివాస్, గాదంపల్లి ప్రధాన కార్యదర్శి మామిడి తిరుపతి, టేకుమట్ల కోశాధికారి కందునూరు శ్రీనివాస్, భూపాలపల్లి ఉపాధ్యక్షుడు నలిగేటి సతీష్, కాసింపల్లి కార్యనిర్వహణ కార్యదర్శి వల్లాల రాంబాబు గౌడ్, ఈ సమావేశలో అధ్యక్షుడు కటకం అశోక్ మాట్లాడుతూ.. మా ఎన్నిక సహకరించిన జిల్లాలోని డీలర్ మిత్రులు మండల అధ్యక్షులు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# వేసవి సెలవుల్లో క్లాసులు నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి...

**- పలు ప్రవేట్ పాఠశాలలో క్లాసులు నిర్వహిస్తున్న పట్టించుకోని విద్యాశాఖ అధికారులు.**
**- పట్ల మధు, ఎస్ఎఫ్ఐ మైబాద్ జిల్లా కార్యదర్శి.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 7, (నిజం చెప్తాం న్యూస్)వేసవి సెలవుల్లో మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా తరగతులు నిర్వహిస్తున్నప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని పట్ల మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తొర్రూర్ మండల కేంద్రంలో జరిగిన ఎస్ఎఫ్ఐ ముఖ్య నాయకులు సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడానికి సెలవులు ఇస్తే కొన్ని ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలో విరుద్ధంగా క్లాసులు నిర్వహించడం ఏంటని ప్రశ్నించారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాలలో ముందు ధర్నాలు చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి ఏమాత్రం పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలలకు అండదండలుగా నిలుస్తున్నారని అన్నారు.. దీనిపై వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి వేసవి సెలవుల్లో పాఠశాల నడుపుతున్న పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు గుండ్ల రాకేష్ తోడూరు మండలం ఉపాధ్యక్షులు మహేష్ మండల నాయకులు సందీప్, త్రిష, వినోద్, ప్రవీణ్ ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో హామీ నెరవేరుతుందా? వెంకంపాహాడ్లో ఉత్కంఠ..!!

**- మా ఇష్టం వచ్చిన వాళ్లకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం, ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో**
**- కాంగ్రెస్ నాయకుడు గోగుల మల్లేష్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.**
**- నిజమైన పేదలకు ఇళ్లు అందేలా చూడాలని గ్రామస్తులు ఎంపీడీవోకి ఫిర్యాదు**



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ మే 07 నిజం న్యూస్మహబూబాబాద్ జిల్లా, వెంకంపాహాడ్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ రచ్చకు దారితీసింది. కాంగ్రెస్ నాయకులు తమ పలుకుబడిని ఉపయోగించి ఇళ్లను తమకు అనుకూలమైన వారికి కేటాయిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారులు మేం చెప్పినట్టే చేయాలి అంటూ కాంగ్రెస్ నాయకుడు గోగుల మల్లేష్ హుకుం జారీ చేయడం, మా ఇష్టం వచ్చిన వాళ్లకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం, ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అని ఎమ్మెల్యే పేరు చెప్పి బెదిరించడం గ్రామస్తుల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది.ఇందుకేనా మేము ఎమ్మెల్యేని గెలిపించుకున్నది అంటూ గ్రామస్తులు నిలదీస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇళ్లు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్తుంటే,మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం వెంకంపాహాడ్ గ్రామంలో మాత్రం కాంగ్రెస్ నాయకుడు గోగుల మల్లేష్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వ్యవసాయ భూమి ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తూ, నిజమైన పేదలను విస్మరిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే నుండి ఇళ్లు తీసుకొచ్చుకున్నానని, మా ఇష్టం వచ్చిన వాళ్లకు ఇల్లు ఇస్తాం, మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అని కాంగ్రెస్ నాయకుడు గోగుల మల్లేష్ బెదిరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై అధికారులు స్పందించి, విచారణ జరిపి నిజమైన పేదలకు ఇళ్లు అందేలా చూడాలని గ్రామస్తులు ఎంపీడీవోకి ఫిర్యాదు చేశారు. ఎంపీడీవో సానుకూలంగా స్పందించి, విచారణ జరిపి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తప్పెట్ల వెంకన్న, తప్పెట్ల విజయ్, తప్పెట్ల అర్జున్, తప్పెట్ల ఎల్లయ్య, తప్పెట్ల గాంధీ, తప్పెట్ల మల్లయ్య పాల్గొన్నారు.

# దేశ రక్షణకు పౌరులు సిద్ధం కావాలి...





కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు ) మే 7:పాకిస్తాన్- ఇండియా మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో యుద్ధం అనేవార్యమైతే దేశ పౌరులు కూడా త్యాగాలకు సిద్ధం కావాలని భారతీయ వాయుసేన విశ్రాంతి ఉద్యోగి ఎస్. శ్రీ నగేష్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో యుద్ధ0 - పౌరుల బాధ్యతపై జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు .పాకిస్తాన్లోని ఉగ్ర స్థావరాలపై ఇప్పటికే మన సైనికులు ధ్వంసం చేయడం జరిగిందని ఈ ఆపరేషన్కు సింధూర అనే నామకరణ0 చేశారని అన్నారు. యుద్ధం వస్తే పాకిస్తాన్ సరిహద్దు రాష్ట్రాలైన జమ్ము కాశ్మీర్, పంజాబ్ ,రాజస్థాన్, ఢిల్లీ తదితర రాష్ట్రాలలో యుద్ధ పరిణామాలు ఉండే అవకాశం ఉందని దక్షిణాది రాష్ట్రాలకు ఆ ఇబ్బంది ఏది ఉండదని అన్నారు. అయినా అప్రమత్తత అవసరమని అన్నారు. ప్రతి కుటుంబం కొద్ది రోజులకు సరిపడా నగదు నిల్వతో పాటు నిత్యవసర సరుకులను నిల్వ చేసుకోవాలని అన్నారు. ఒకవేళ విద్యుత్ సరఫరా నిలిచిపోతే దానికి ప్రత్యామ్నాయంగా బ్యాటరీ లైట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. దాడి జరిగే సమయంలో బోర్లా పడుకుని చెవులు గట్టిగా మూసుకోవాలని అన్నారు. సైరన్ శబ్దం పెంచుతూ తగ్గుతూ ఉంటే శత్రువిమానాలు మనమీద దాడి చేయబోతున్న దానికి సంకేతమని అన్నారు. సైరన్ ఆగకుండా మోగుతుంటే అంతా క్లియర్ అయినట్లు సంకేతమని అన్నారు. సరిహద్దులను రక్షణ దళాలు కాపాడతాయి కాబట్టి స్థానిక ప్రాంతాలను పౌరులే కాపాడుకోవాలని శ్రీ నగేష్ తెలిపారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ అడ్డాల సత్యనారాయణ, అడబాల రత్న ప్రసాద్, పెండెం శ్రీదేవి, రవిశంకర్ పట్నాయక్, దొంగ రామ సత్యనారాయణ, ఉంగరాల వెంకటేశ్వరరావు, అడబాల సత్యనారాయణ ,ఓం నమశ్శివాయ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ వైఫల్యం



**- ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు వీరపాగ రామకృష్ణ**
**- కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి బంకల ఎల్లయ్య**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 07 (నిజం చెపుతాం)ధర్మ సమాజ్ పార్టీ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందించడం జరిగింది.అందులో ప్రధానంగా వరి ధాన్యం కొనుగోలు వద్ద మ్యాచర్ రాలేదని ఆలస్యం చేస్తున్నారని, మ్యాచర్ వచ్చిన వడ్లను సంచుల్లో నింపి లారీలు రాలేదని కొనుగోలు కేంద్రాల వద్ద నిల్వ ఉంచి రైతులను ఇబ్బందులు గురిచేస్తున్నారని వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యానికి ప్రాథమికంగా అవసరమైన కవర్లను నిర్వాహకులు ఇవ్వలేదని ఎత్తిన వరి ధాన్యంలో కూడా షార్టేజీతో రైస్ మిల్లర్లు దింపుకుంటున్నరాని పై అంశాల పట్ల తక్షణమే చర్య తీసుకుని ఎండిన ప్రతి గింజలు కొనుగోలు చేసి లారీల కొరత లేకుండా, ఎత్తిన వరి ధాన్యాన్ని షార్టేజి లేకుండా మిల్లర్లు దించుకునే విధంగా తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి బంకల ఎల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు నత్తి సుధాకర్ మహారాజ్,నాయకులు కుర్మయ్య, మండలాల అధ్యక్షులు ఈశ్వర్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.




# మాదకద్రవ్యాల పై అవగాహన సదస్సు

**- డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ - జి.ఉత్తరయ్య**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 07 (నిజం చెపుతాం) వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జిల్లా సీనియర్ సివిల్ జడ్జి వి.రజని ఆదేశానుసారం బాలకృష్ణయ్య క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో వేసవి శిక్షణ శిబిరం క్రీడాకారులను ఉద్దేశించి ముఖ్య అతిథి డిప్యూటీ లీగల్ డిఫెన్స్ ఉత్తరయ్య మాట్లాడుతూ రాజ్యంగ పర చట్టాలపై అవగాహన కల్పిస్తూ క్రీడాకారులు డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థల పట్ల అప్రమత్తంగా ఉండి మానసిక దృఢ సంకల్పం తో జీవితం లో ఉన్నత స్థానానికి ఎదగాలని పేర్కొన్నారు.నేటి సమాజం లో డ్రగ్స్ మహమ్మారి ని నిర్మూలించేందుకు టోల్ ఫ్రీ నంబర్:1908 కు సంప్రదించాలని కోరారు.అదే విధంగా 18 సం,, లోపు బాలబాలికలకు ఇతరత్ర న్యాయ పరమైన సమస్యల పట్ల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తరుపున ఎటువంటి ఫీజు చెల్లించకుండా ఉచిత న్యాయ సహాయం ను పొందాలని టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ఉత్తరయ్య, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ అసిస్టెంట్స్ శ్రీదేవి, రఘు, బాలుర పాఠశాల మైదాన పిఈటి కుమార్, లీగల్ సర్వీసెస్ పారాలిగల్ వాలంటీర్లు బంకల రవి, శివప్రసాద్, మరియు క్రీడాకారులు పాల్గొనడం జరిగింది.



# పరేషన్ సిందూర్‌లో ఉపయోగించిన ఆయుధాలు ఇవే!

'ఆపరేషన్ సిందూర్'లో భాగంగా పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై త్రివిధ దళాలు చేసిన దాడులకు సంబంధించి పాకిస్థాన్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న విజువల్స్‌ను ప్రభుత్వం షేర్ చేసింది. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లోని 9 ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు నిర్వహించింది. ఆ వీడియోలో అర్ధరాత్రి వేళ రద్దీ రోడ్డుపై జనాలు, బైకులపై వెళ్తున్నవారు పెద్ద ఎత్తున గుమికూడారు. వారికి కొంత దూరంలో బాంబు పడి పెద్ద ఎత్తున మంటలు చెలరేగడం కనిపించింది. పొగ కూడా దట్టంగా కమ్ముకుంది. కొన్ని క్షణాల తర్వాత భారత క్షిపణి దాడిచేసినట్టుగా ఒక విజిల్ సౌండ్, భారీ విస్ఫోటనం కనిపించింది. ఇది బహుశా దీర్ఘశ్రేణి ఎస్‌సీఏఎల్‌పీ క్షిపణి అయి ఉంటుంది. బాంబు పేలుడు దాటికి వీడియో చిత్రీకరిస్తున్న వ్యక్తి ఒక్కసారిగా వెనక్కి తగ్గడం వీడియోలో కనిపించింది. ఒక పెద్ద, ప్రకాశవంతమైన నారింజ రంగు ఫైర్‌బాల్ (మంటలు) ఆ ప్రాంతంలో కనిపించింది. ప్రజలు అరబిక్‌లో ప్రార్థనలు చేయడం, భయాందోళనలతో అరవడం ఆ వీడియోలో వినిపించింది.మరో వీడియో కారు డ్యాష్‌బోర్డులోని కెమెరా రికార్డు చేసింది. దీని ప్రకారం అది పోలీస్ చెక్‌పోస్టును దాటుతోంది. ఆ కారు డ్రైవర్ ప్రయాణికుడితో మాట్లాడుతూ 'బాంబు' అని అనడం ఆ వీడియోలో వినిపించింది. దూరంగా రెండోసారి మరో భారీ పేలుడు, నారింజ రంగులో మంటలు చెలరేగడం కనిపించింది.

# భారత సైన్యానికి భారతీయుల మద్దతు...

**- ప్రతీకారం తీర్చుకున్న భారత్**
**- పాకిస్తాన్ ఉగ్రవాదుల శిబిరాలపై ఉక్కు పాదం**
**- ఆపరేషన్ సింధూర్ పెహల్గమ్ మృతుల ఆత్మకు శాంతి**
**- బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్ హర్షం**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 07 (నిజం చెపుతాం)పాకిస్తాన్ పాలిట కాశ్మీర్ లోని లక్ష్యాలను లక్ష్యంగా చేసుకొని భారత సైన్యం మెరుపు దాడులు చేపట్టి పేహల్గామ్ లో ఉగ్రవాదుల చేతుల్లో మృతి చెందిన 26 మంది భారతీయుల ప్రాణాలు బలి తీసుకున్న పాకిస్తాన్ ఉగ్రవాద కుక్కలకు భారత సైన్యం సరియైన దీటైన సమాధానం చెప్పిందని ఆయన అన్నారు.పెహల్గాం సంఘటన తర్వాత భారత సైన్యం ఒక్కసారిగా పాకిస్తాన్ పాలిత కాశ్మీర్లోని తీవ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకొని ఈ దాడులు ప్రణాళిక బద్దంగా చేపట్టిందని ఆపరేషన్ సింధూర్ పేరుతో జరిగిన ఈ దాడిలో దాదాపు 90 మంది దాకా ఉగ్రవాదులు మరణించడం వెనక భారత సైన్యం విశిష్ట కృషి ఉందని ఆపరేషన్ సింధూర్ పేరుతో కేంద్ర ప్రభుత్వం పెహల్గామ్ లో భారతీయ సంస్కృతి భారతీయ మహిళలు నుదుటిపై కుంకుమ తిలకం నుదుట కుంకుమ బొట్టు చెదిరిపోయిన సందర్భంగా భారత సంస్కృతిని మంటగలిపిన ఉగ్రవాదులకు దీటైన సమాధానం చెప్పేందుకు ఆపరేషన్ సింధూర్ పేరుతో దాడులు చేపట్టిందని ఆయన పేర్కొన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్రం శాఖ మంత్రి అమిత్ షా. తో పాటు భారత సైన్యం పెహల్గాం లో ఉగ్రవాదులు జరిపిన దాడిని జీర్ణించుకోలేని పరిస్థితిలో ఆరోజు నుంచి కంటిమీద నిద్ర లేకుండా ఉగ్రవాదులను తుది ముట్టించే లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. తీవ్రవాద శిబిరాలపై భారత సైన్యం ఒక్కసారిగా ఈ ఆపరేషన్ పేరుతో మిస్సెల్ రాకెట్లు ద్వారా ఉగ్రవాదులను నిర్ధాక్షణంగా కాల్చి చంపిన విషయం పట్ల భారత సైన్యానికి భారతీయులందరూ సెల్యూట్ చేయాలని ఆయన పిలుపునిచ్చారు. భారత సైన్యం వెనకన ప్రతి భారతీయ పౌరుడు బాసటగా భరోసగా ఉండవలసిన అవశ్యకత ఎంతైనా ఉందని మును రవీందర్ పేర్కొన్నారు. పే పేహల్గాం టూరిస్టులపై ఉగ్రవాదుల దాడి తర్వాత పాకిస్తాన్ పై భారత్ ప్రతీకారం తీర్చుకోవడం దేశ ప్రజలు గర్విస్తున్నారని అన్నారు. అంతే కదా అధునాతన ఆయుధాలు క్షిపణులు. మిషన్ రాకెట్లు ఉంటే ఐదలతో ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేసిందని ఈ ప్రతీకారం రాబోయే మరికొన్ని రోజుల్లో పాకిస్తాన్ ఉగ్రముఖాలను పూర్తిగా నిర్మూలించేందుకు భారత ప్రభుత్వం



కంకణం కట్టుకున్నదని అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భారత సైన్యంతో పాటు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హెూంశాఖ మంత్రి అమిత్ షా తో పాటు భారతీయులందరికీ భారతీయ జనతా పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఇలాంటి ఆపరేషన్ దాడులు మరిన్ని చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# గోపాలపేటలో భూ భారతి రెవెన్యూ సదస్సు...

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 07 (నిజం చెపుతాం)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టం (ఆర్.ఒ.ఆర్ యాక్టు)2025 లో భాగంగా వనపర్తి జిల్లాలోని గోపాల్పేట మండలాన్ని పైలెట్ మండలంగా గుర్తించి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో రెవెన్యూ అధికారులు స్వయంగా గ్రామాల్లోకి వెళ్లి ప్రజల నుండి భూ ఫిర్యాదులను స్వీకరిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం గోపాల్పేట మండలంలోని పోల్కే పహాడ్, చాకలిపల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారుజిల్లా కలెక్టర్ పోల్కే పహాడ్ గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును పరిశీలించారు. ప్రజలు తమ సమస్యలు తీసుకొని రెవెన్యూ సదస్సుకు వచ్చిన వారికి నిర్ణిత ప్రొఫార్మలో పూరించి ఇచ్చే విధంగా ఇద్దరు రెవెన్యూ సిబ్బందిని కూర్చోబెట్టారు. దరఖాస్తులోని సమస్యను అర్థం చేసుకొని పరిష్కరించే విధంగా గ్రామానికి చెందిన రెవెన్యూ రికార్డులు పాత ఆర్. ఒ.ఆర్ రిజిస్టరు, పహాని రికార్డులు, చేసాల వంటి రికార్డులతో పాటు ప్రస్తుతం ఆన్లైన్ ఉన్న భూ రికార్డులను రెవెన్యూ అధికారులు క్షుణ్ణంగా



పరిశీలిస్తూ పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు.ఎన్నో సంవత్సరాల నుండి అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు భూ భారతి రెవెన్యూ సదస్సు ద్వారా పరిష్కారం అవుతుందని రైతులు ఎంతో నమ్మకంతో సదస్సుకు వస్తున్నారు. సమస్య ఉన్న ప్రతి రైతు రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు.భూ సమస్య ఉన్న ప్రతి ఒక్కరూ రెవెన్యూ శాఖను సద్వినియోగం చేసుకునే విధంగా



గ్రామాల్లో ప్రజలను అవగాహన కల్పించాలని సూచించారు. నేడు మండలంలోని పోల్కే పహాడ్ గ్రామంలో 44 దరఖాస్తులు, చాకలిపల్లి గ్రామం నుండి 29 వెరసి ఈ రోజు 73 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.ఆర్డీవో సుబ్రహ్మణ్యం,తహసిల్దార్ రాజు,డిటి తిలక్ రెడ్డి ఇతర రెవెన్యూ సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు

# అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం....

**- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.**

ఏటూరునాగారం(ములుగు) మే7 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ చిత్తశుద్ధితో అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని, పేద వాడి కలలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లాలోని వాజేడు మండలం టేకులగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజా, నాగారం నుండి పాయబట్ల వరకు 400 లక్షలు తో బి.టి రోడ్డు నిర్మాణ పనులు, 150 లక్షల అంచనా విలువ తో వాజేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయ భవన నిర్మాణం, ఎద్చర్లపల్లి నుండి ముత్తారం వరకు 300 లక్ష తో బి.టి. రోడ్డు నిర్మాణం పనులను శంకుస్థాపనలు, 14 లక్షలతో నిర్మించిన బేబీ బర్త్ వెయిటింగ్ భవనము ను రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, భద్రాచలం శాసనసభ్యులు డా. తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ శబరిష్ , ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా లతో కలిసి ప్రారంభించినారు.అనంతరం కొంగాల గ్రామం 57 మందికి , నాగారం గ్రామం 64 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు మంత్రి అందచేశారుఅనంతరం వెంకటాపురం మండలం కేంద్రం లో అంచనా విలువ 60 లక్షల నిధులతో ఉపకార్య నిర్వాహక ఇంజనీర్ (పి.ఆర్) కార్యాలయ భవన నిర్మాణ పనులకు రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా లతో కలిసి శంకుస్థాపన చేశారు.పాత్రపురం గ్రామంలోని రైతు వేదిక లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు మంత్రి అందచేశారు.ఈ సందర్భంగా పలుచోట్ల ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో మంత్రి పొంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రంలో 8 లక్షల 19 వేల కోట్ల రూపాయల అప్పులు చేసి ప్రజలపై పెను భారం మోపిందని, ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గత పాలకులు చేసిన అప్పులు తీర్చడంతో పాటు సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని వివరించారు. ప్రతి నిరుపేద ఆడబిడ్డకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇండ్లను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందని, వాజేడు, వెంకటాపూరం మండలాలలో నిరుపేదలు ఇండ్లు నిర్మించుకోవడానికి, పలు అభివృద్ధి



కార్యక్రమాలకు ఈరోజు శంకుస్థాపనలు చేయడం జరుగుతుందని తెలిపారు. గత ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు నూతన హామీలను అమలు చేయడానికి కార్యక్రమాలను చేపట్టిన ఈ సంవత్సరం ఉగాది నుండి ధనికుడు తినే సన్నబియ్యాన్ని పేదలకు అందించాలని లక్ష్యంతో ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందజేస్తున్నామని అన్నారు. గతంలో పాలించిన దొర కాలంలో అరకొరగా ఉద్యోగ అవకాశాలు కల్పించగా నేటి ప్రజా ప్రభుత్వం పది నెలల కాలంలోనే 57 వేల 662 ఉద్యోగ అవకాశాలు కల్పించిందని, రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం భూ భారతి చట్టం తెచ్చి పేద రైతులకు చుట్టంగా మార్చిందని అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు భరోసా కల్పించాలని ఉద్దేశంతో రాజీవ్ వికాస్ పథకం కింద ఆర్థిక సహాయం చేయాలని లక్ష్యంతో అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, అర్హులైన వారందరికీ జూన్ 2వ తేదీన ఆరువేల కోట్ల రూపాయలను అందజేయడం జరుగుతుందని అన్నారు. నిరుపేద విద్యార్థినీ, విద్యార్థులకు నూతన పరిజ్ఞానంతో విద్యను బోధించడానికి చర్యలు తీసుకోవడంతో పాటు నిరుపేదలు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద వైద్య సేవలు పొందడానికి పది లక్షల రూపాయలను పెంచడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం పేదల పట్ల సవతి తల్లి ప్రేమ కనపరిచినప్పటికీ నేటి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పేదల కన్నీళ్లను చూడవడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. పేదవారి ఆశయాన్ని నెరవేర్చడం కోసం రాష్ట్రంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందని, రానున్న రోజులలో రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి మెరుగుపరిన అనంతరం నూతన పథకాలను అమలు చేయడం జరుగుతుందని మంత్రి వివరించారు.. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం.భద్రాచలం శాసన సభ్యులుతెల్లం వెంకట్రావు. భద్రాచలం నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు



తీసుకుంటున్నామని భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు.బుధవారం వాజేడు, వెంకటాపురం మండలాలలో జరిగిన పలు కార్యక్రమాలలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో పాటు ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐటీడీఏ పరిధిలోని గ్రామాల నిరుపేద ప్రజలకు అదనంగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. తన నియోజకవర్గం పరిధిలోని వాజేడు, వెంకటాపురం మండలాలలోని అన్ని గ్రామాలలో అన్ని వర్గాల నిరుపేద ప్రజలు ఉన్నారని వారందరికీ దశలవారీగా ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. పేదవారి సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులైన నిరుపేదల అందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. తాను ఎన్నికల ముందు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేస్తానని తెలిపారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణ పనులను త్వరత గతిన పూర్తి చేయడానికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నదని అన్నారు. వాజేడు మండలంలోని టేకులగూడెం గ్రామంలో 106 ఇల్లు మంజూరు కాగా 62 ఇండ్లు గ్రౌండ్ లెవెల్ లో ఉన్నాయని 15 ఇండ్లు గ్రౌండ్ ఇండ్లు నిర్మాణం పూర్తి కావడంతో లబ్ధిదారులకు మొదటి విడత డబ్బులు చెల్లించడం జరిగిందని వివరించారు. ఇండ్ల నిర్మాణం కోసం సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్మాణ పనులను పూర్తి చేయడానికి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం జిల్లాను ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిరుపేదలకు ఐటిడిఏ పరిధిలోని ఆదివాసి గిరిజనులకు ఇండ్ల నిర్మాణం కోసం అదనపు ఇండ్లను కేటాయించిందని అన్నారు.ఈ కార్యక్రమములో ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు...




కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) మే 7 :భారత స్వాతంత్ర చరిత్రలో ఒక మహోజ్వల శక్తిగా పోరాటం చేసిన విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు అని గ్రంథాలయ విశ్రాంతి అధికారి చింతపల్లి సుబ్బారావు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు వర్ధంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం 27 ఏళ్ల వయసులోనే చాలా పరిమిత వనరులతో బ్రిటిష్ సామ్రాజ్యమనే మహాశక్తిని ఢీకొన్నారని అన్నారు. చిన్నప్పటి నుంచి ఆయనలో దైవభక్తి, నాయకత్వ లక్షణాలు, దానగుణం అధికంగా ఉండేవని అన్నారు. అనేక యుద్ధ విద్యల్లో ఆరితేరారని అన్నారు. మన్యం వాసుల కష్టాలను కడ తేర్చడానికి, తెల్లదొరల దోపిడీని ఎదుర్కోవడానికి ,గిరిజనులకు అండగా నిలిచి పోరాడారని అన్నారు. 1924 మే 7న అల్లూరిని బ్రిటిష్ ప్రభుత్వం కాల్చి చంపిందని సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, ఉంగరాల వెంకటేశ్వరరావు,శిరీష ,ఓం నమశ్శివాయ, చింతపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ వార్డు సచివాలయాల ద్వారా 6 సేవా కార్యక్రమలు ప్రారంభించిన - కలెక్టర్ షణ్ మోహన్ సగిలి



కాకినాడ, మే 7 (నిజం ప్రతినిధి):రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లాలో నూతన రైస్ కార్డుల నమోదుతో పాటు రైస్ కార్డులకు సంబంధించి మరో 6 సేవలను గ్రామ,వార్డు సచివాలయాల ద్వారా బుధవారం నుండి ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు నూతన రైస్ కార్డుల కోసం ఇప్పటి వరకూ అందిన ధరఖాస్తులను, కొత్తగా పెట్టుకునే ధరఖాస్తులను సచివాలయాలలో ఏపి సేవా ప్లాట్ ఫారమ్ ద్వారా నమోదు చేసేందుకు మండల, సచివాలయ సిబ్బందిని సంసిద్ధం చేసామని ఆయన తెలిపారు. అలాగే నూతన రైస్ కార్డుల నమోదుతో బాటు రైస్ కార్డుల విభజన, రైస్ కార్డులలో సభ్యుల చేర్చడం, సభ్యుల తొలగింపు, రైస్ కార్డు సరండర్ చేయడం, కార్డులో చిరునామా మార్పు, తప్పుగా నమోదైన రైస్ కార్డు ఆధార్ సీడింగ్ సవరణ సేవల కొరకు కూడా ప్రజలు సచివాలయాలను సంప్రతించ వచ్చునని తెలియజేసారు. రైస్ కార్డులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన ఈ సేవలను జిల్లాలో అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తమ ప్రకటనలో కోరారు.

# ఎనీ టైం మందు.. అక్రమార్జన తో వైన్ షాపులు...




**- దృతరాష్ట్రుడ్ని తలపిస్తున్న ఎక్సైంజ్ డిపార్ట్మెంట్**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) మే 7 :-ఏ వీధి తిరిగినా ఎంతెంత దూరం తిరిగినా కనిపించేది వైన్స్ షాప్.సిటీలో మద్యం విక్రయాలు వేల పాల లేకుండా పోయింది ఉదయం లేచింది మొదలు అర్ధరాత్రి తెల్లవారుజామున వరకు ఎనీ టైం మద్యం మెడికల్ షాపుల కన్నా మద్యం షాపులు కలకల్లాడుతూ సామాన్యుని జేబులు సైతం దోచేస్తున్న పరిస్థితి...కూటమి పాలనలో మద్యం అమ్మకాలు ప్రయివేటుకు ఇచ్చేయడంతో ఎనీటైమ్ మందు ఎక్కడపడితే అక్కడ లభిస్తుంది. మద్యం వ్యాపారంలో ఆరితేరిన వ్యాపారులు నిబంధనలకు పాతరేస్తూ దర్జాగా వ్యాపారాన్ని సాగిస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరించడం విమర్శలకు తావిస్తోంది. కాకినాడ జిల్లాలో 155 ప్రయివేటు మద్యం దుకాణాలు, 20 బార్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకూ మాత్రమే మద్యం అమ్మకాలు జరగాలి. అయితే పలుచోట్ల రాత్రి 12 గంటలయినా వైన్స్ షాపులు తెరిచేవుంటున్నాయి. దీనికితోడు బెల్ట్ షాపుల ద్వారా యథేచ్ఛగా 24 గంటలూ అమ్మకాలు సాగిస్తూ వ్యాపారులు జేబులు నింపుకుంటున్నారు. సమయం మించిపోయిన తర్వాత పోలీసులు వస్తే లైట్ ఆపేసి చిన్న కన్నం ద్వారా ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి ఎనీ టైం మందును అందుబాటులో ఉంచుతున్నారు. పర్మిట్ రూములు లేకపోయినా సిట్టింగ్‌లు పెట్టి విక్రయాలు జరుపుతున్నా సంబంధిత అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. విచ్చలవిడిగా వ్యాపారాలు జరుపుతున్నా పట్టించుకునే నాథుడు లేడని ప్రజలు విమర్శస్తున్నారు. ఇంతిలా మద్యం విక్రయాలు జరుగుతున్నా ఎక్సైజ్ శాఖ మామూళ్ల మత్తులో పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ధనార్జనే ధ్యేయంగా వైన్ షాపుల వ్యవహార శైలి..ఈ మధ్యకాలంలో అధిక మద్యం సేవించి కుర్రాళ్ళ కొట్లాటలు దౌర్జన్యాలు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బెల్ట్ షాపులు నెరవేస్తే తోలు తీస్తా అన్నప్పటికీ కొంత మంది ప్రజాప్రతినిధులు కనుసైగల్లో వైన్ షాపులు,బెల్ట్ షాపులకు పర్మిషన్లు ఇస్తూ తమ ఖజానాలు నింపుకుంటున్నటున్నారు అని ప్రజలు వాపోతున్నారు..

# జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేలా అధికారులు కృషి చేయాలి...

**- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.రవి రాథోడ్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,మే.7, (నిజం చెబుతాం న్యూస్)జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో మహబూబాబాద్ జిల్లాను అగ్ర బాగాన ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి రవి రాథోడ్ ప్రోగ్రాం అధికారులతో జరిపిన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ, రానున్న రోజులలో ఎండల తీవ్రత 44 డిగ్రీల పైకి చేరే అవకాశాలు ఉ న్నట్లు మహబూబాబాద్ జిల్లాలోని ప్రజలకు హీట్ వేవ్ పై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని, ఓ ఆర్ ఎస్ జింక్ కార్నర్లను ఏర్పాటు చేయాలని, జాతీయ ఉపాధి హామీ పథకం కింద పని చేసే కార్మికుల పట్ల శ్రద్ధ వహించి ఓ ఆర్ ఎస్ పాకెట్లను అందుబాటులో ఉంచాలని అన్నారు. రానున్న వర్షా కాలానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున ముందస్తుగా తీసుకోవలసిన జాగ్రత్తలపై కీటక జనిత వ్యాధులను నివారించడానికి ముందస్తుగానే యాక్షన్ ప్లాన్ తయారు చేసుకొని తదనుగుణముగా నియంత్రణ చర్యలను చేపట్టాలని ఆయన అన్నారు. అంతేకాకుండా ప్రతి మండలంలో, జిల్లాలో రాపిడ్ యాక్షన్ టీమ్ లను ఏర్పాటు చేయాలని ప్రోగ్రాం అధికారులను ఆదేశించారు.జాతీయ క్షయ వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో విధిగా తెమడ పరీక్షలు నిర్వహించి, ఒకవేళ పాజిటివ్ గా నిర్ధారణ జరిగితే పూర్తి చికిత్స ను అందించాలని తెలిపారు.మహబూబాబాద్ జిల్లాలో సిజేరియన్ కాన్పుల శాతం ఎక్కువగా ఉందని ఆందోళన వ్యక్తపరుస్తూ తల్లుల సమావేశంలో సాదారణ ప్రసవాలపై అవగాహన కల్పించాలని, దానికి తగినట్లుగా గర్భిణిగా ఉన్నప్పుడు యోగా నేర్పించాలని ముఖ్యంగా మొదటి సారి గర్భం దాల్చిన స్త్రీల యొక్క ఇంటిలోని పెద్దవారికి సాదారణ ప్రసవం వల్ల కలిగే లాభాల పైన అవగాహన కలిగి%శీ%చాలని అన్నారు.అనంతరం ఫార్మసీ అధికారులు, ల్యాబ్ టెక్నీషియన్, డాటా ఎంట్రీ ఆపరేటర్ ల తో నిర్వహించిన సమావేశములో ఆయన మాట్లాడుతూ డాక్టర్లు చికిత్స మాత్రమే రాస్తారని, మందులు ఇవ్వాల్సిన బాధ్యత, గడువు ముగిసిందా లేదా చూసుకోవాలిసిన బాధ్యత ఫార్మసీ అధికారులదేనని ఆయన అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేసే ల్యాబ్ టెక్నీషియన్ లు ప్రతి రోజు వారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన వారికి రక్త పరీక్ష శాంపిల్స్ తీసి జిల్లాలోని టీ హబ్ కి పంపించి వారి రిపోర్ట్ లు



సకాలములో అందే విదంగా చూడాలని ఆయన తెలిపారు. డాటా ఎంట్రీ ఆపరేటరులు విధిగా ప్రతి ఆరోగ్య కార్యక్రమం రిపోర్ట్ లను అంతర్జాలము లో నమోదు చేయాలని తెలిపారు.ఈ సమావేశములో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ నాగేశ్వర్ రావు, డాక్టర్ లక్ష్మినారాయణ, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ శ్రవణ్, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ లు రాజు, పురుషోత్తమ్, గీత, శారధ, ఎంపిహెచ్ఈఓ లు స్వామి, లోక్య, గోపిచంద్, తదితరులు పాల్గొన్నారు.

# మే 20 న జరిగే దేశవ్యాపిత సమ్మెను జయప్రదం చేయండి

**- క్యాబ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.**

**- జిల్లా రవాణా అధికారికి సమ్మె నోటీస్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 7,( నిజం చెప్తాం న్యూస్)కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కార్మిక ప్రజా వ్యతిరేకవిధానాలనుఉ పసంహరించుకోవాలని, క్యాబ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మే 20 న జరిగే దేశవ్యాప్తంగా జయప్రదం చేయాలని బుధవారం మహబూబాబాద్ జిల్లా రవాణా అధికారి సాయి చరణ్ కు సమ్మె నోటీసు అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుల రాజు, కుంటా ఉపేందర్ , క్యాబ్ డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కన్నెం నాగరాజు లు మాట్లాడుతూ, కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ స్వాతంత్రానికి పూర్వం నుండి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని విమర్శించారు.8 గంటలు పనిదినాన్ని 12 గంటలకు పెంచిందని దుయ్యబట్టారు.యూనియన్ ల ఏర్పాటు చేసుకోవాలంటే కార్మికుల అవసరాన్ని బట్టి కాకుండా అధికారికి ఇష్టం ఉంటే యూనియన్ ఏర్పాటు చేయవచ్చు అనే పరిస్థితి ఇచ్చి పరోక్షంగా యాజమాన్యాల చేతిలో యూనియన్ని పెట్టిందని,కార్మికుల సమ్మె హక్కును ప్రశ్నార్ధకం చేసిందని విమర్శించారు. రవాణా రంగ కార్మికులపై భారాలు వేసి అనేక రకాల సమస్యలను సృష్టిస్తుందని 2019లో తీసుకొచ్చిన మోటారు వాహనాల సవరణ చట్టం రవాణా రంగ కార్మికులకు గుదిబండగా మారిందని వారన్నారు. తక్షణం ఆ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. క్యాబ్ ఆటో డ్రైవర్లకు ప్రమాద బీమా పథకాన్ని 10 లక్షలు ఇవ్వాలని, రవాణా రంగ కార్మికుల సంక్షేమం కోసం సంక్షేమ చట్టాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమస్యల సాధన కోసం జరిగే ఈనెల 20 జరిగే దేశవ్యాప్త సమ్మెను ఆటో, క్యాబ్, డీసీఎం, లారీ, తదితర ట్రాన్స్పోర్ట్ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.సామాజిక సంక్షేమానికి కోతలు పెట్టి సామాన్యులపై భారాలు మోపి కార్పొరేట్ గుథా సంస్థలకు



రాయితీలు ప్రకటిస్తుందని ఉపాధి, నిరుద్యోగం, అధిక ధరలు, ఆకలి, అసమానతలు ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను కూడా పట్టించుకోవడంలేదని వారు దుయ్యపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి, గుణగంటి మోహన్, క్యాబ్ వర్కర్స్ యూనియన జిల్లా కార్యదర్శి నూకల శీను, విజయ్, రాజేష్, సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలున్న ప్రతి రైతు గ్రామ రెవెన్యూ సదస్సును వినియోగించుకోవాలి

**- భూ భారతి నూతన ఆర్ఓఆర్ రెవెన్యూ చట్టం ద్వారా సామాన్య ప్రజలకు భూ సమస్యలు పరిష్కారం .అవుతాయి.**

**- దంతాలపల్లి మండలం పైలెట్ ప్రాజెక్టు ద్వారా రైతులకు వేగంగా ఉచిత సేవలు.**

**- ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచండి, రైతులకు ఇబ్బంది లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి.**

**- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 7,( నిజం చెబుతా%శీ% న్యూస్)భూ భారతి నూతన ఆర్ఓఆర్ రెవెన్యూ చట్టం ద్వారా సామాన్య ప్రజలకు భూ సమస్యలు పరిష్కారం అవుతాయని, ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచి రైతులకు ఇబ్బంది లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలనీ, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ మరిపెడ మండలం అబ్బాయి పాలెం, ఎల్లంపేట, దంతాలపల్లి మండలం రామవరం, వేములపల్లి, వంతడపుల, నరసింహులపేట, ఉగ్గంపల్లి చిన్న గూడూరు మండలాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.భూభారతి నూతన రెవెన్యూ చట్టం అమలులో జిల్లాలోని దంతాలపల్లి మండలం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక అయినందున అక్కడ నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన భూభారతి రెవెన్యూ చట్టం ద్వారా సామాన్య రైతులకు ప్రజలకు వేగంగా ఉచిత సేవలు అందించడం జరుగుతుందని, జిల్లాలో భూభారతి నూతన చట్టం గ్రామసభలు దరఖాస్తుల స్వీకరణ లో పైలెట్ ప్రాజెక్టుగా మండలం ఎంపిక అయినందున ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రెవెన్యూ గ్రామ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించి ఆన్లైన్ నమోదు చేసి వారికి సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులకు పంపి క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించడం కోసం ప్రభుత్వ నిబంధనల ప్రకారం ముందుకు సాగుతున్నామని, ఈ అవకాశాన్ని రైతులు అధిక సంఖ్యలో హాజరై తమ దరఖాస్తులను సమర్పించడం జరుగుతుందని అన్నారు. పూర్తిగా ఉచిత దరఖాస్తుల నమోదు ప్రక్రియ, ఆన్లైన్ వివరాలను యంత్రాంగమే సిద్ధం చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం తెలిపిన సూచనల ప్రకారం గ్రామ రెవెన్యూ సభలను చేపట్టడం జరుగుతుందన్నారు.రెవెన్యూ సదస్సులలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేసవి తీవ్రత నేపథ్యంలో కావాల్సిన త్రాగునీరు, టెంట్, చైర్స్ తదితర సౌకర్యాలను కల్పించామని తెలిపారు. మండలంలో ఇంకా భూ సమస్యలు ఏమైనా ఉన్నా రైతులు సంబంధిత గ్రామ రెవెన్యూ సదస్సుల ద్వారా తమ దరఖాస్తులను సమర్పించాలని, పైలెట్ ప్రాజెక్టు లో భాగంగా చేపట్టిన ఈ గ్రామ సదస్సులు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జూన్ నుండి జిల్లా వ్యాప్తంగా ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ కోరారు.ప్రాథమిక వ్యవసాయ సహకార శాఖ (ప్యాక్స్) ఆధ్వర్యంలో నడుస్తున్న అబ్బయ్యపాలెం, ఎల్లంపేట, రాజవరం, వేములపల్లి, ఐకెపి ఆధ్వర్యంలో నడుస్తున్న వంతడుపుల , ఉగ్గంపల్లి గ్రామాలలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ



చేశారు.జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో ఎఫెక్యూ నామ్స్, నాణ్యత ప్రమాణాల ప్రకారం ధాన్యం కొనుగోలు చేస్తూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని సూచించారు.ధాన్యం కొనుగోలు చేసిన రైతుల యొక్క వివరాలను ఆన్లైన్ లో నమోదు చేసి వెంటనే డబ్బులు పడేవిధంగా సంబధిత కేంద్రం అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.వాతావరణ పరిస్థితుల దృష్ట్యా కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్స్ , గన్ని సంచులు, కావలసిన అన్ని సౌకర్యాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం సూచించిన విధంగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు. రవాణా చేయు సందర్భంలో లారీలు, హమాలీలను సిద్ధంగా ఉంచుకోవాలనీ ఏలాంటి జాప్యం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, స్థానిక తహసిల్దార్లు, సైదులు, సునీల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా పటానికి పుష్పాలంకరణ

**- జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా**

కాకినాడ, మే 7 (నిజం ప్రతినిధి)స్వాతంత్ర పోరాటంలో మన్యం ప్రాంతంలోని గిరిజనుల సమీకరించుకొని బ్రిటిష్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేసిన గొప్ప పోరాటయోధుడు అల్లూరి సీతారామరాజు అని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా పేర్కొన్నారు. బుధవారం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా..పాడా పీడీ చైత్ర వర్షిణి ఇతర శాఖల అధికారులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జేసీ రాహుల్ మీనా మాట్లాడుతూ..తెలుగు నేల మీద స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న అనేక మంది ఉద్యమకారులలో అల్లూరి సీతారామరాజు ఒకరన్నారు. భారత స్వాతంత్ర సంగ్రామానికి మన్యంలో ఎందరో పోరాట వీరులను తీర్చిదిద్ది బ్రిటీష్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేసిన విప్లవ వీరుడు సీతారామరాజు అని ఆయన కొనియాడారు. మన్యం ప్రజల హక్కుల కోసం, దేశ స్వాతంత్ర కోసం పోరాడి చిన్న వయసులోనే ప్రాణత్యాగం చేసిన అల్లూరి సీతారామరాజు జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని జేసీ తెలిపారు. కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసరావు, సెట్రాజ్ సీఈవో మల్లికార్జునరావు, కలెక్టరేట్ ఏవో రామ్మోహన్ రావు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆపరేషన్ సిందూర్ విజయవంతం: సైన్యానికి రాహుల్, ఖర్గే ప్రశంసలు

ఆపరేషన్ సిందూర్' విజయవంతం కావడం పట్ల కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ భారత సైన్యాన్ని అభినందించారు. "మన సాయుధ బలగాలను చూసి గర్విస్తున్నాను. జై హింద్!" అని ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే భారత సాయుధ బలగాలను ప్రశంసించారు. "పాకిస్థాన్, పీవోకేల నుంచి పుట్టుకొస్తున్న అన్ని రకాల ఉగ్రవాదంపై భారత్‌కు దృఢమైన జాతీయ విధానం ఉంది. పాకిస్థాన్, పీవోకేలలోని ఉగ్రవాద శిబిరాలపై దాడులు చేసిన మన భారత సాయుధ బలగాలను చూసి మేం గర్విస్తున్నాం. వారి దృఢ సంకల్పం, ధైర్యసాహసాలను అభినందిస్తున్నాం" అని ఖర్గే 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి జరిగిన నాటి నుంచే, సరిహద్దు ఉగ్రవాదంపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవడానికైనా భారత జాతీయ కాంగ్రెస్ సాయుధ బలగాలకు, ప్రభుత్వానికి అండగా నిలిచిందని ఆయన నొక్కిచెప్పారు. "ఈ తరుణంలో జాతీయ ఐక్యత, సంఘీభావం అత్యంత అవసరం. భారత జాతీయ కాంగ్రెస్ మన సాయుధ బలగాలతో ఉంది. గతంలో మా నాయకులు మార్గం చూపారు. మాకు జాతీయ ప్రయోజనాలే అత్యంత ముఖ్యం" అని ఖర్గే స్పష్టం చేశారు.బుధవారం తెల్లవారుజామున 'ఆపరేషన్ సిందూర్'ను భారత సైన్యం చేపట్టింది. ఇది ఒక ప్రణాళికాబద్ధమైన, సంయమనంతో కూడిన, దృఢమైన సైనిక ప్రతిస్పందన అని అధికారులు వర్ణించారు. జైషే మహమ్మద్, లష్కరే తోయిబా వంటి ఉగ్రవాద సంస్థలకు చెందిన తొమ్మిది అత్యంత కీలకమైన ఉగ్ర లక్ష్యాలను విజయవంతంగా ఛేదించినట్లు భారత ప్రభుత్వం వెల్లడించింది. ఈ ఆపరేషన్‌లో పౌరులకు గానీ, పాకిస్థాన్ సైనిక మౌలిక సదుపాయాలకు గానీ ఎలాంటి నష్టం వాటిల్లలేదని స్పష్టం చేసింది. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన దారుణ ఉగ్రదాడిలో ఒక నేపాలీ జాతీయుడితో సహా 26 మంది పౌరులు మరణించిన ఘటనకు బాధ్యులైన వారిని జవాబుదారీగా చేయాలనే లక్ష్యంతో, పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారకుండా సంయమనం పాటిస్తూ భారత్ ఈ చర్యలు తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సీనియర్ అధికారులు రాత్రంతా ఈ ఆపరేషన్ పురోగతిని నిశితంగా పర్యవేక్షించారు.

# కేంద్ర జల సంఘం ఛైర్మన్‌తో ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ

**-రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా పలు ప్రతిపాదనలను ఆయన కేంద్రం ముందుంచారు.**

మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ అంశం ఈ సమావేశంలో ప్రధానంగా చర్చకు వచ్చింది. బ్యారేజీ మరమ్మతులు, భవిష్యత్తు కార్యాచరణపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర జలసంఘం ఛైర్మన్‌కు వివరించారు. జాతీయ డ్యామ్ భద్రతా అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) ఇచ్చిన నివేదికలో మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణం, డిజైన్‌లో స్పష్టమైన లోపాలున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌లో ఒక ప్రాంతంలో నిర్మిస్తామని ప్రతిపాదించి, ఆచరణలో మరోచోట నిర్మాణం చేపట్టారని మంత్రి తెలిపారు. ఎన్‌డీఎస్‌ఏ సూచనల మేరకు సీడబ్ల్యూసీలో సమగ్రంగా చర్చించి తదుపరి నిర్ణయాలు తీసుకోవాలని, ఈ అంశంపై ప్రస్తుతం అధ్యయనం జరుగుతోందని ఆయన వెల్లడించారు. ప్రజాధనం ఏమాత్రం వృథా కాకుండా చూస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.కృష్ణా నదిపై టెలిమెట్రీల ఏర్పాటుకు సంబంధించి అవసరమైన నిధులను ఇప్పటికే కృష్ణా నది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ)కి అందజేసినట్లు మంత్రి ఈ సందర్భంగా కేంద్ర జలసంఘం ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం తొలి విడతకు 45 టీఎంసీల నీటిని, అలాగే సమ్మక్క-సారక్క బ్యారేజీకి 44 టీఎంసీల నీటిని కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు, పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ కారణంగా తెలంగాణ భూభాగంలో ఎదురయ్యే ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా నష్ట నివారణ చర్యలు చేపట్టాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.

# నిరుపేద గడపకు సంక్షేమ పథకాలు...



**-పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మాత్రి**



చర్ల,మే07(నిజం చెపుతాం)రాష్ట్రంలోని దారిద్ర్య రేఖకు ప్రతి నిరుపేద ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం చర్ల మండలంలో పర్యటించిన మంత్రి సుబ్బంపేట గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనము, లక్ష్మీ కాలనీలో కోటి 16 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన గ్రంథాలయము తేగడ గ్రామంలో పుల్లరి సుధాకర్ సరోజిని దంపతుల ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇంటికి భూమి పూజ చేశారు...ముందుగ సుబ్బంపేట గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారుడైన వాసం ముసలయ్య కుటుంబ సభ్యులతో కలసి సన్న బియ్యంతో తయారు చేసిన భోజనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుపేదలందరికీ ఆహార భద్రత కల్పించేలా సన్న బియ్యం పంపిణీ ప్రారంభించామని సన్న బియ్యం పంపిణీతో ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని,ఈ చారిత్రాత్మకమైన ఘట్టానికి తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు.ఇందులో ప్రజలను భాగస్వాములను చేస్తున్నామని, 80 శాతానికి పైచిలుకు బడుగు బలహీన, దళిత, గిరిజన, మైనార్టీ నిరుపేద ప్రజలు లబ్ధి పొందుతున్నారని అన్నారు.ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతామని అన్నారు...ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, పీఏ పీసీ ఛైర్మన్ రవి కుమార్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో బి రాహుల్, ఆర్డీవో దామోదర్ రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ,హౌసింగ్ పిడి శంకర్, తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీ ఓ మస్తాన్ అలీ, మరియు ఇతర శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారతీయుడిగా గర్వంగా ఉందన్న సీఎం

ఆపరేషన్ సిందూర్' పరిణామాల నేపథ్యంలో రాష్ట్రంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందుజాగ్రత్త చర్యలు చేపట్టాలని అన్ని ప్రభుత్వ విభాగాలను రేవంత్ రెడ్డి అప్రమత్తం చేశారు. ఈ మేరకు ఉన్నతాధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఈ రోజు సాయంత్రం రాష్ట్రంలో నిర్వహించ తలపెట్టిన మాక్‌డ్రిల్ కార్యక్రమాన్ని కూడా ఆయన స్వయంగా పర్యవేక్షించనున్నారు. రాష్ట్ర భద్రతా యంత్రాంగం సంసిద్ధతను సమీక్షించడమే ఈ పర్యవేక్షణ ఉద్దేశంగా తెలుస్తోంది.అలాగే, ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో రేవంత్ రెడ్డి ఫోన్‌లో మాట్లాడారు. తాజా పరిస్థితుల దృష్ట్యా పర్యటనను ముగించుకుని తక్షణమే హైదరాబాద్‌కు తిరిగి రావాల్సిందిగా సూచించారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. భారత సైన్యం చేపట్టిన ఈ సాహసోపేత చర్య దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్న వేళ, రాష్ట్ర ప్రభుత్వం కూడా అప్రమత్తంగా వ్యవహరిస్తూ తగిన చర్యలు చేపడుతోంది.

# పాతబస్తీలో హైడ్రా కూల్చివేతలు... ఎంఐఎం నిరసనలు

చంద్రాయాణగుట్ట నియోజకవర్గం పరిధిలోని బండ్లగూడ మండలం, అక్బర్ నగర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇక్కడ సర్వే నంబర్లు 303 నుంచి 306 వరకు విస్తరించి ఉన్న సుమారు 2000 గజాల ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు కబ్జా చేసి, అక్రమంగా నిర్మాణాలు చేపట్టారని గుర్తించిన హైడ్రా బృందం వాటిని కూల్చివేసింది.ఇటీవలి కాలంలో చెరువులు, ప్రభుత్వ స్థలాల్లో వెలుస్తున్న అక్రమ కట్టడాలపై హైడ్రా ప్రత్యేక దృష్టి సారించింది. ఈ తాజా చర్యలతో కబ్జాదారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. అయితే, హైడ్రా చేపట్టిన ఈ కూల్చివేత కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తూ పలువురు ఎంఐఎం కార్పొరేటర్లు, మహిళా నాయకులు ఆందోళనకు దిగారు. "హైడ్రా రంగనాథ్ డౌన్ డౌన్" అంటూ వారు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ నిరసనల నేపథ్యంలో పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో, పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆందోళన చేస్తున్న పలువురు ఎంఐఎం నాయకులు మరియు మహిళా నాయకులను అదుపులోకి తీసుకున్నారు. హైడ్రా దాడుల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందుజాగ్రత్త చర్యగా ఆ ప్రాంతంలో భారీగా పోలీసు బలగాలను మోహరించారు.ప్రభుత్వ స్థలాలు లేదా చెరువు శిఖం భూముల్లో ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపడితే, ఆ సమాచారాన్ని తమకు అందిస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామని హైడ్రా అధికారుల వర్గాలు ఈ సందర్భంగా స్పష్టం చేశాయి. అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపుతామని, ప్రభుత్వ భూముల పరిరక్షణే తమ లక్ష్యమని వారు తేల్చిచెప్పారు.

# భారత్ లక్ష్యం పాకిస్థాన్ కాదు.. ఉగ్రవాదులు మాత్రమే: రాజ్‌నాథ్ సింగ్

**-రెండు కేంద్ర పాలిత ప్రాంతాలలో ప్రారంభించిన సందర్భంగా ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.**

ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, "మన సైనికులు రాత్రికి రాత్రే అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించారు. ఉగ్రవాద శిబిరాలపై అత్యంత సాహసోపేతమైన దాడులు చేసి తమ సత్తా చాటారు. ఈ ఆపరేషన్‌లో సాధారణ పౌరులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, కేవలం ఉగ్ర శిబిరాలనే లక్ష్యంగా చేసుకున్నారు" అని వివరించారు.పహల్గామ్‌లో అమాయక పౌరుల మరణానికి కారణమైన ఉగ్రవాదులనే మట్టుబెట్టామని ఆయన తెలిపారు. దేశ భద్రతకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. ఈ ఆపరేషన్‌కు పూర్తి స్వేచ్ఛనిచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా గుర్తుచేశారు.భారత్ లక్ష్యం పాకిస్థాన్ కాదని, కేవలం ఉగ్రవాదులు మాత్రమేనని రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. "ధైర్యసాహసాలు ప్రదర్శించిన మన సైనికులకు నా ధన్యవాదాలు. సరిహద్దు రాష్ట్రాల విషయంలో పూర్తి అప్రమత్తతతో వ్యవహరిస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు పెరిగిన తరుణంలో, భారత సైన్యం ప్రతీకార చర్యలు చేపట్టింది.సీమాంతర ఉగ్రదాడులకు కుట్రపన్నినట్లు భావిస్తున్న మొత్తం తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై సైన్యం పూర్తి కచ్చితత్వంతో దాడులు నిర్వహించినట్లు భారత ప్రభుత్వం వెల్లడించింది. ఈ దాడుల్లో పాకిస్థాన్ సైనిక సదుపాయాలపై ఎలాంటి దాడి జరగలేదని, తద్వారా ఉద్రిక్తతలు మరింత పెరగకుండా జాగ్రత్తలు తీసుకున్నామని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# అమెరికన్ క్యాంపస్‌లలో భయోత్పాతం...

అమెరికన్ విద్యా సంస్థలలో ఉన్న విదేశీ విద్యార్థులంతా ఇప్పుడు చాలా భయపడిపోతున్నారు. వాళ్ళని ఎత్తుకుపోవచ్చు లేదా వాళు ళ్ంటున్న ప్రదేశాలకు వందలాది మైళ్ళ దూరంలో ఉండే నిర్బంధ కేంద్రాలకు వాళ్ళని తరలించవచ్చు. అక్కడ ఎంతకాలమైనా నిర్బంధించవచ్చు, ఆ తర్వాత వాళ్ళని వాళ్ల స్వదేశాలకు పంపేయవచ్చు. అక్కడి చట్టాలను ఉల్లంఘించినందుకు కాదు. కేవలం అక్కడి అధికారులు వాళ్ళకి తోచినట్టు వ్యవహరించడమే కారణం. కచ్చితమైన అంచనాలు లేవు కాని కనీసం 1500 మంది విద్యార్థులకు ఇప్పటిదాకా వీసాలు రద్దయ్యాయి. వారందరినీ త్వరలో వారి వారి దేశాలకు వెనక్కి పంపేయనున్నారు. ఆ విద్యార్థులలో ఎక్కువమంది "యూదు వ్యతిరేకత"ను కనబరచినందుకుగాను వారిని లక్ష్యంగా చేసుకున్నామని అధికారులు అంటున్నారు. అయితే ఈ "యూదు వ్యతిరేకత" అంటే ఏమిటన్నది ఎవరు తేలుస్తారంటే అదంతా అక్కడి అధికారుల ఇష్టమే. ఏ యే కార్యకలాపాలు "యూదు వ్యతిరేకత"గా పరిగణించబడతాయో నిర్దేశించే నిబంధనలు కాని, పరిధులు కాని ఎక్కడా లేవు.టఫ్ట్స్ యూనివర్సిటీ అని ఒకటుంది. అక్కడి విద్యార్థులు 'టఫ్ట్స్ డైలీ' అనే పత్రికను నడుపుతారు. ఆ పత్రికలో ఇజ్రాయిల్ నుండి పెట్టుబడులను ఉపసంహరించాలని యూనివర్సిటీని కోరుతూ ఒక సంపాదకీయ వ్యాసం మరొకరితో కలిసి రాసినందుకు ఒక విద్యార్థిని లక్ష్యంగా చేసుకున్నారు. మరొక విద్యార్థికి ఒక బంధువు ఉన్నారు. ఆ బంధువు హమాస్ కి సలహాదారుగా పని చేశారు. ఒక దశాబ్దం కిందట ఆ పదవిని వదిలేశారు. పైగా 2023లో హమాస్ చేసిన దాడిని విమర్శించారు కూడా. అయినా సరే ఈ విద్యార్థిని లక్ష్యంగా చేసుకున్నారు. సోషల్ మీడియాలో పోస్టులు కూడా విద్యార్థులను ఇక్కట్లపాలు చేయవచ్చు. విద్యార్థుల సోషల్ మీడియా పోస్టులన్నింటినీ ఇప్పుడు అక్కడ అధికారులు పరిశీలిస్తున్నారు. వాటిని బట్టి ఎవరిని ఎత్తుకుపోవచ్చు, ఎవరిని నిర్బంధించబచ్చు, ఎవరిని వారి స్వదేశాలకు తిప్పి పంపవచ్చు అన్నది నిర్ధారించనున్నారు. దాంతో భయపడిపోతున్న విద్యార్థులు వాళ్ళ సోషల్ మీడియా పోస్టుల్ని డిలీట్ చేసే పనిలో పడ్డారు.ఇంతకూ "యూదు వ్యతిరేకత"ను వ్యక్తం చేయడం అనేది చట్ట విరుద్ధం అని ఎక్కడా చెప్పలేదు. దానిపై చర్యలు తీసుకోవచ్చునని కూడా ఎక్కడా చెప్పలేదు. తాము లక్ష్యంగా చేసుకుని శిక్షిస్తున్న విద్యార్థులంతా అమెరికన్ విదేశాంగ విధానానికి విరుద్ధంగా పని చేస్తున్నారని మాత్రమే అధికారులు చెప్తున్నారు. అమెరికా ప్రపంచవ్యాప్తంగా యూదు వ్యతిరేకత అనేది లేకుండా చేయాలన్న లక్ష్యాన్ని కలిగివుంది. ఆ విధానాన్ని విమర్శించే విధంగా ఏ విదేశీ విద్యార్థి అయినా మాట్లాడినా, సోషల్ మీడియా పోస్టులు పెట్టినా ఆ విద్యార్థిని వెనక్కి పంపేస్తాం అన్నది అమెరికా పాలసీగా ఇప్పుడు ఉంది.కోట్లాది మంది పాలస్తీనియన్లను నిర్వాసితులుగా మార్చి వారి భూభాగాలను స్వాధీనం చేసుకుని అక్కడ ఇజ్రాయిల్ అనే దేశాన్ని ఏర్పాటు చేసిన "ఆక్రమణ వలసవాదాన్ని" గురించి కాస్సేపు మరిచిపోదాం. గాజాలో ఒక జాతినే ఉనికిలో లేకుండా చేయడానికి ఇజ్రాయిల్ సాగిస్తున్న నరమేధం, అది మానవత్వ విలువలను ఎంత ఘోరంగా నాశనం చేస్తున్నప్పటికీ, దానినీ కాస్సేపు పక్కన పెడదాం. ఈ నరమేధానికి వ్యతిరేకంగా అనేకమంది యూదు విద్యార్థులే గొంతెత్తి నిరసనలలో భాగస్వాములౌతున్నారన్న వాస్తవాన్నీ పక్కన పెడదాం. నెతాన్యహు ప్రభుత్వం గాజాలో సాగిస్తున్న దుర్మార్గాన్ని ఇజ్రాయిల్ లోని మెజారిటీ ప్రజానీకం సైతం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నదీ పక్కన పెడదాం. "యూదు వ్యతిరేకత" వేరు. "యూదు జాత్యహంకార విస్తరణవాదం" వేరు అన్న దాన్నీ పక్కన పెడదాం. ఇక్కడ విషయం ఏమంటే అమెరికన్ ప్రభుత్వం ఎవరినైనా, ఏదో ఒక సాకుతో వెనక్కి పంపేసే హక్కు తనకు ఉన్నట్టు వ్యవహరిస్తోంది. యూదు వ్యతిరేకత అన్నది ఒక సాకు మాత్రమే. అమెరికన్ ప్రభుత్వ విధానాలతో, చర్యలతో విభేదించే ఏ అంతర్జాతీయ విద్యార్థినైనా వాళ్లు తమ దాడులకు లక్ష్యంగా చేసుకుంటున్నారు.ఇప్పుడు విదేశీ విద్యార్థుల మీద, విదేశీ ప్రొఫెసర్ల మీద-వాళ్ళు గ్రీన్ కార్డు హోల్డర్లు అయినప్పటికీ- దాడులు సాగిస్తున్న అమెరికన్ ప్రభుత్వం రేపు తన స్వంత పౌరుల మీద కూడా ఇదే మాదిరిగా దాడులు చేయదన్న గ్యారంటీ ఏమైనా ఉందా? అమెరికన్ రాజ్యాంగం లోని మొదటి అమెండ్‌మెంట్ వాక్ స్వేచ్ఛను గ్యారంటీ చేస్తుంది. గ్రీన్ కార్డు కలిగివున్న వాళ్ళకి ఇది వర్తిస్తుందా అన్న సందేహం ఉండొచ్చు. కాని ఈ రోజు గ్రీన్ కార్డు కలిగినవారి స్వేచ్ఛను నిరాకరించగలిగిన ప్రభుత్వం రేపు అమెరికన్ పౌరులకు కూడా నిరాకరించదన్న గ్యారంటీ ఏముంది? వాళ్ళు కూడా "అమెరికా వ్యతిరేకులతో" చేతులు కలుపుతున్నారన్న సాకుతో శిక్షార్హులుగా పరిగణించబడతారు కదా?1960-70 దశకాల్లో అమెరికన్ యూనివర్సిటీల్లో వాతావరణం ఏవిధంగా ఉండేదో, దానితో పోల్చి ప్రస్తుత వాతావరణాన్ని పరిశీలిద్దాం. అమెరికాలోను, ఇతర దేశాల్లోను యూనివర్సిటీల్లో వియత్నాం మీద అమెరికా సాగిస్తూండిన యుద్ధానికి వ్యతిరేకంగా భారీ నిరసనలు తలెత్తాయి. ఎక్కడ చదువుకుంటున్న విదేశాల విద్యార్థులు అక్కడ యూనివర్సిటీల్లో జరిగిన నిరసన ఉద్యమాల్లో పాల్గొన్నారు. ఆ

# ఉగ్రవాదులను అంతం చేయాల్సిందే... ఉగ్రవాద శిబిరాలపై దాడులు అనివార్యం

దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు, ఉగ్రవాదుల దాడుల నుంచి పౌరులను రక్షించేందుకు చేపట్టే చర్యల్లో భాగంగా 'ఆపరేషన్ సిందూర్' వంటివి అనివార్యమని వైఎస్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గాల పరిశీలకులు, రీజినల్ కోఆర్డినేటర్లతో సమావేశమయ్యారు. ఈ భేటీకి ముందు కొందరు ముఖ్య నేతలతో ఆయన 'ఆపరేషన్ సిందూర్' గురించి ప్రత్యేకంగా చర్చించారు.సందర్భంగా జగన్ మాట్లాడుతూ... ఉగ్రవాద స్థావరాలు, వారి శిక్షణ శిబిరాలపై దాడులు చేయడం అనేది దేశ రక్షణలో కీలకమైన భాగమని అభిప్రాయపడ్డారు. "దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడం, ఉగ్రవాదుల దాడుల నుంచి తన పౌరులను రక్షించుకోడం అన్నది దేశానికి అత్యంత ముఖ్యమైన కర్తవ్యం" అని ఆయన స్పష్టం చేశారు.కశ్మీర్‌లోని పహల్గామ్ లో అమాయకులైన పర్యాటకులపై జరిగిన ఉగ్రవాదుల దాడిని జగన్ తీవ్రంగా ఖండించారు. ఇది మానవత్వంపై జరిగిన దాడిగా ఆయన అభివర్ణించారు. ఇటువంటి క్రూరమైన ఉగ్ర చర్యలను భారత రక్షణ దళాలు సమర్థవంతంగా తిప్పికొట్టాయని ప్రశంసించారు. "అలాంటి ఉగ్ర చర్యలపై భారత రక్షణ దళాలు గట్టిగా స్పందించాయి. ఆపరేషన్ సిందూర్ అనివార్యమైన చర్య. భారత రక్షణ బలగాలకు యావత్‌దేశం అండగా నిలుస్తుంది" అని జగన్ తెలిపారు. దేశ పౌరుల భద్రత లక్ష్యంగా రక్షణ బలగాలు తీసుకుంటున్న ప్రతి చర్యకు దేశం మొత్తం మద్దతుగా ఉంటుందని ఆయన అన్నారు.న్ కార్డు కలిగినవారి స్వేచ్ఛను నిరాకరించగలిగిన ప్రభుత్వం రేపు అమెరికన్ పౌరులకు కూడా నిరాకరించదన్న గ్యారంటీ ఏముంది? వాళ్ళు కూడా "అమెరికా వ్యతిరేకులతో" చేతులు కలుపుతున్నారన్న సాకుతో శిక్షార్హులుగా పరిగణించబడతారు కదా?1960-70 దశకాల్లో అమెరికన్ యూనివర్సిటీల్లో వాతావరణం ఏవిధంగా ఉండేదో, దానితో పోల్చి ప్రస్తుత వాతావరణాన్ని పరిశీలిద్దాం. అమెరికాలోను, ఇతర దేశాల్లోను యూనివర్సిటీల్లో వియత్నాం మీద అమెరికా సాగిస్తూండిన యుద్ధానికి వ్యతిరేకంగా భారీ నిరసనలు తలెత్తాయి. ఎక్కడ చదువుకుంటున్న విదేశాల విద్యార్థులు అక్కడ యూనివర్సిటీల్లో జరిగిన నిరసన ఉద్యమాల్లో పాల్గొన్నారు. ఆ విదేశీ విద్యార్థులను ప్రత్యేకించి లక్ష్యం చేసుకుని బెదిరించినదీ లేదు, నిర్బంధించినదీ లేదు. మరి అప్పటికి, ఇప్పటికి వచ్చిన తేడా ఏమిటి? ఎందుకు ఇప్పుడు ఈ విధంగా విదేశీ విద్యార్థులను భయోత్పాతానికి గురిచేస్తున్నారు?సామ్రాజ్యవాదం స్వభావంలో మార్పు వచ్చినదేమీ లేదు. అప్పుడెంత నిర్దాక్షిణ్యంగా